పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 136 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 17-8-2026 పేజీలు 12 వెల 5/-

## ఓపిక నశిస్తే.. జీవన్‌రెడ్డిలా తిరగబడతా



**వనపర్తి ఎమ్మెల్యే డబ్బులతో టికెట్ తెచ్చుకున్నారు**

**నా కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే కలిసి రూ.కోట్లు తిన్నారు**

**సొంత పార్టీపై చిన్నారెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**గోపాల్‌పేట, ఆగస్టు 16 మీడియా టుడే**
కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. డబ్బులతో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని.. నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మార్చారని, తన పనులకు అడ్డుపడుతూ.. తన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తనకు ఓపిక నశిస్తే మరో జీవన్‌రెడ్డిలా మారి తిరగబడతానని హెచ్చరించారు. ఆదివారం వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఎమ్మెల్యే టికెట్ చిన్నారెడ్డికి ఇవ్వాలని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ.. రేవంత్‌రెడ్డికి చెప్పారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారు. కానీ, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి నాకు టికెట్ ఇవ్వలేదు" అని చిన్నారెడ్డి అన్నారు. వనపర్తిని అవినీతిమయంగా మార్చారని, తాను అభివృద్ధి పనులు చేపట్టాలనుకుంటే ఎమ్మెల్యే తన వారికే పనులు ఇవ్వాలంటూ వాటిని ఆపుతున్నారని ఆరోపించారు. సీఎం శంకుస్థాపన చేసిన ఐటీ టవర్ నిర్మాణం, నర్సింగాయిపల్లి వద్ద పీజీ కేంద్రంలో బాలికలకు రూ.9 కోట్లతో వసతిగృహం, బాలురకు రూ.15 కోట్లతో హాస్టల్ నిర్మాణానికి టెండరు పిలిచారని, కానీ, ఆ పనులు జరగడం లేదని తెలిసి తాను స్వయంగా ఆయా శాఖల మంత్రి, అధికారుల వద్దకు వెళ్లి అడిగానని తెలిపారు. అయితే.. పనులకు ఎమ్మెల్యేనే అడ్డు పడ్డారని, ఆ కాంట్రాక్టర్ తన మనిషి కాదంటూ కాంట్రాక్టు రద్దు చేయించారని వారు చెప్పారన్నారు. గోపాల్‌పేట మండలంలో వ్యవసాయ మార్కెట్‌ను ఎమ్మెల్యే అనుచరుడి కోసం ఎక్కడో అడవిలో నిర్మించారని ఆరోపించారు. బుద్ధారం చెరువు రైట్ కెనాలే 2018 ఎన్నికల్లో తన కొంప ముంచిందన్నారు. "మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ఒక ఎక్స్‌కవేటర్, నాలుగు టిప్పర్లు పెట్టుకొని.. ఊరూరా తిరుగుతూ చెరువులకు కాల్వలు తవ్వి.. నీరు ఇచ్చేసరికి జనం చిన్నారెడ్డిని మరిచిపోయారు. ఇద్దరూ కలిసి కోట్లు కోట్లు తిని, ప్రజల నోట్లో డబ్బులు పెట్టి నా రాజకీయంపై దెబ్బ కొట్టారు" అని చిన్నారెడ్డి వాపోయారు. ఈ అక్రమాలపై విజిలెన్స్ అధికారులు వారి ఇళ్లకు కూడా వెళ్లారని, కానీ.. ప్రజా ప్రతినిధులపై చర్యలకు సంకోచిస్తున్నారని చెప్పారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి తెలిపారు. మండల స్థాయిలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం కోసం అవసరాన్ని బట్టి రైతు వేదికలను ఉపయోగించుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుమతి ఇచ్చారని ఒక ప్రకటనలో చిన్నారెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ క్షమాపణ చెప్పాల్సిందే!

**వందేమాతరాన్ని సోనియా అవమానించారు**

**ఈ పాపాన్ని ప్రజలు క్షమించరు: అమిత్ షా**



**న్యూఢిల్లీ/జైపూర్, ఆగస్టు 16: మీడియా టుడే**
వందేమాతరాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆరోపించారు. దీనిపై వెంటనే దేశ ప్రజలకు, గీత రచయిత బంకించంద్ర ఛటోపాధ్యాయకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం రాజస్థాన్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో అమిత్‌షా మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దిన వేడుకల్లో వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్నప్పుడు మధ్యలోనే ఆపేయాలని సోనియాగాంధీ కోరారు. ఆ దృశ్యాలను అందరూ టీవీల్లో చూశారు. సోనియాజీ.. 140 కోట్ల మంది ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. మీరు చేసిన ఈ పాపాన్ని వారు క్షమించరు" అని పేర్కొన్నారు. సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలని బంకించంద్ర వారసుడు, బీజేపీ ఎమ్మెల్యే సుమిత్రో ఛటర్జీ కూడా డిమాండ్ చేశారు. అయితే, వందేమాతర అంశంలో బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అమిత్ షా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యసభ వేదికగా అంబేద్కర్‌ను అవమానించిన వ్యక్తి, 2002 వరకు కూడా త్రివర్ణపతాకాన్ని ఎగురవేయని సంస్థకు చెందిన వ్యక్తి.. ఇప్పుడు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమన్నారు. ఖర్గేకు కుర్చీ ఏర్పాటు చేయాలని మాత్రమే సోనియాగాంధీ కోరారని తెలిపారు.

## టిమ్స్ రెడీ

**నేటి నుంచే సనత్‌నగర్ ఆస్పత్రిలో వైద్యసేవలు**

**ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా సనత్‌నగర్ టిమ్స్**

**1082 పడకలు.. అందులో 300 ఐసీయూ బెడ్స్**

**తొలుత ఓపీ సేవలు, నెల తర్వాత సర్జరీలు**

**2 నిమిషాల్లోనే రక్త నమూనాలు టెస్టింగ్ ల్యాబ్‌కు**

**1126 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం**

**2360 పోస్టులు మంజూరు చేసిన సర్కారు**

**సాధారణ రోగులకు నిమ్స్ మాదిరిగానే చార్జీలు**




**హైదరాబాద్, ఆగస్టు 16 మీడియా టుడే**
సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో నిర్మించిన ప్రతిష్ఠాత్మక డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డీఆర్ఎంసీఆర్ టిమ్స్) నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభించనున్నారు. ప్రభుత్వ రంగంలో ఒకే దశలో నిర్మించిన అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. మొత్తం రూ.1126 కోట్ల వ్యయంతో 22.6 ఎకరాల విస్తీర్ణంలో, 11.70 లక్షల చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో ఈ సమగ్ర వైద్య సముదాయాన్ని అభివృద్ధి చేశారు. నాలుగు బ్లాకులుగా నిర్మించిన ఈ ఆస్పత్రి 75 శాతం నీటి పొదుపుతో ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ సాధించింది. ఆరు కీలక విభాగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా దీన్ని తీర్చిదిద్దారు. ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ రంగంలో నిర్మితమైన ఈ ఆస్పత్రిలో ఏర్పాటు చేయటం విశేషం. ఈ వ్యవస్థ ద్వారా రోగుల నుంచి పరీక్షలు చేసేందుకు సేకరించిన నమూనాలు ఒకటి నుంచి రెండు నిమిషాల్లోనే సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేరతాయి. ఆస్పత్రిలోని నాలుగు ప్రధాన బ్లాకుల్లో మొత్తం 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లు ఇందులో ఉన్నాయి. డయాగ్నస్టిక్స్ విభాగంలో 17 పాథాలజీ ల్యాబ్‌లు, 12 మైక్రో బయాలజీ ల్యాబ్‌లు, 10 బయో కెమిస్ట్రీ ల్యాబ్‌లు, 5 ప్రత్యేక ల్యాబ్‌లు ఉన్నాయి.

## 'మెగా' గర్జన!

### ప్రతిభతో సాధించాం.. నిందలు సహించం

**ఉపాధ్యాయులను అవమానిస్తే పుట్టగతులుండవ్**

**రేయింబవళ్లు కష్టపడి చదివి ఉద్యోగాలు తెచ్చుకున్నాం**

**అధికారంలో ఉండగా ఒక్క డీఎస్సీ ఇవ్వకుండా..**

**ఇప్పుడు కుట్ర బుద్ధితో, నిస్సిగ్గుగా వైసీపీ ఆరోపణలు**

**గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చడానికి మాపై నిందలా?**

**పాఠాలే కాదు.. గుణపాఠాలు కూడా చెబుతాం**

**వాస్తవాలు తెలుసుకొని.. బురద చల్లడం మానుకోండి**

**ఆనందించే సమయంలో ఆవేదనకు గురిచేస్తున్నారు**

**బెజవాడలో కదం తొక్కిన 'మెగా డీఎస్సీ' ఉపాధ్యాయులు**




**విజయవాడ, ఆగస్టు 16: మీడియా టుడే**
కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలు చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా 'గురువులు' గర్జించారు. వైసీపీ తీరుకు నిరసనగా ఆదివారం విజయవాడలో మెగా డీఎస్సీ-2025 ఉపాధ్యాయులు భారీ స్థాయిలో ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, గోదావరి జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన టీచర్లు కదంతొక్కారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై దిక్కులు పిక్కటిల్లేలా తమ గళాన్ని వినిపించారు. ఈ ర్యాలీ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బందర్ రోడ్డులోని అంబేద్కర్ స్మృతివనం వరకు సాగింది. ఉపాధ్యాయులంతా ముక్తకంఠంతో 'ఇది మీరు చెబుతున్నట్లు దగా డీఎస్సీ కాదు.. మెగా డీఎస్సీ.. ప్రతిభ గల డీఎస్సీ.. పాఠాలే కాదు.. గుణపాఠాలు కూడా చెబుతాం, నిజం తెలుసుకోండి.. బుద్ధి తెచ్చుకోండి.. బురదచల్లటం మానుకోండి..' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 'గురువులను అవమానించిన వారికి పుట్టగతులుండవు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై విషప్రచారాన్ని ఆపకపోతే విజయవాడ సాక్షిగా ప్రకాశం బ్యారేజీలో పడేస్తాం' అని హెచ్చరించారు.

**మా కృషిని అవమానిస్తే.. సహించం**
ఏళ్ల పాటు రేయింబవళ్లు కష్టపడి, కుటుంబాలకు దూరంగా ఉండి ఉద్యోగాలు సాధిస్తే.. ఆనందించాల్సిన సమయంలో మమ్మల్ని, మా తల్లిదండ్రులను కన్నీరు పెట్టేలా చేస్తున్నారని టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1లో వైసీపీ చేసిన అక్రమాలను కప్పిపెట్టుకోవటానికే డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. కొత్త డీఎస్సీని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ కుట్రకు తెరతీసిందన్నారు. నిరుద్యోగులు వారి ట్రాప్‌లో పడొద్దని సూచించారు. ముందుగా ఉపాధ్యాయులంతా స్టేడియం దగ్గర సంఘటితమయ్యారు. ప్రతి ఒక్క టీచర్ ప్లకార్డులను చేతబూనారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో నెలకొన్న నిరాశను మెగా డీఎస్సీ తొలగించిందని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు దుష్ప్రచారానికి దిగడం తగినది కాదని హితవు పలికారు. 'ఇది మా స్వయం కృషి, అవమానిస్తే, హేళన చేస్తే ఊరుకోం' అని స్పష్టం చేశారు. హారిజాంటల్ రిజర్వేషన్ల గురించి తెలుసుకోవాలన్నారు.


**దద్దరిల్లిన ఆత్మగౌరవ ర్యాలీ**
ర్యాలీ ఆద్యంతం ఉపాధ్యాయులు నినాదాలతో హోరెత్తించారు. 'నిరుద్యోగుల కలలకు ప్రతిరూపం మెగా డీఎస్సీ, అసత్యాలు ప్రచారం చేయొద్దు', 'స్వార్థ రాజకీయాలకు మమ్మల్ని బలిచేయొద్దు', 'ప్రతిభతో గెలిచిన విజేతలం, నిందలు వేస్తే బుద్ధి చెబుతాం' అనే నినాదాలు రాసివున్న పలు ప్లకార్డులను ప్రదర్శించారు. ర్యాలీ అసాంతం ఉపాధ్యాయులు ఎత్తిన ప్లకార్డులు కిందకు దించలేదు. దీనిని బట్టి ఎంత అంకితభావంతో ఉపాధ్యాయులు ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్నారో అర్థమవుతుంది. ర్యాలీ స్టేడియం నుంచి అంబేద్కర్ స్మృతివనంలోకి ప్రవేశించాక కొందరు ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహం పాదాల వద్దకు చేరారు.

## నౌకాదళానికి 6 అత్యాధునిక జలాంతర్గాములు

**రూ.70వేల కోట్ల వ్యయం..**

**జర్మనీసహకారంతో దేశీయంగా తయారీ**

**సీసీఎస్ ముందుకు ప్రతిపాదన**



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** నౌకాదళం కోసం జర్మనీ సహకారంతో రూ.70వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆరు అత్యాధునిక జలాంతర్గాముల నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్ట్ 75(ఐ) ఒప్పందం ఎట్టకేలకు ముందుకు కదలనుంది. ఈ ప్రతిపాదన త్వరలోనే క్యాబినెట్ భద్రతా వ్యవహారాల కమిటీ (సీసీఎస్) ముందుకు రానుంది. ముంబైలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్(ఎండీఎస్), జర్మనీకి చెందిన థైసెన్‌క్రూప్ మెరైన్ సిస్టమ్స్(టీఎంకేఎస్) భాగస్వామ్యంతో ఈ జలాంతర్గాములను భారత్‌లోనే నిర్మించనున్నారు. ఈ ఒప్పందం సంవత్సరాల తరబడి చర్చల దశలోనే ఉంది. సీసీఎస్ ఆమోదం లభిస్తే ఒప్పందంపై సంతకం చేయడానికి, పనులు ప్రారంభించడానికి మార్గం సుగమం కానుంది. కాగా, ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్(ఏఐపీ) సాంకేతికతతో నిర్మించే ఈ జలాంతర్గాములకు నీటి అడుగున ఎక్కువ కాలం ఉండటంతో పాటు శత్రువులకు ఆచూకీ దొరక్కుండా సంచరించే సామర్థ్యం ఉంటుంది.

## ఎలక్ట్రిక్ ఆటోలకు 1.50 లక్షల సబ్సిడీ!

**ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం-26 కింద ఆర్థిక సాయం**

**రూ.200 కోట్లు బడ్జెట్ కేటాయింపు ప్రతిపాదన**

**క్యూర్‌లో 18,766 ఆటోలకు ప్రయోజనం: మంత్రి పొన్నం**



**హైదరాబాద్, ఆగస్టు 16 మీడియా టుడే**
హైదరాబాద్‌ను పర్యావరణహిత ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం--2026' రూపకల్పనకు మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపిందని వెల్లడించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతంలో పెట్రోల్, డీజిల్‌తో నడుస్తున్న ఆటో రిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం లేదా వాటిని కొత్త ఎలక్ట్రిక్ ఆటోలతో భర్తీ చేయడం ద్వారా పట్టణ ప్రజా రవాణాను నెట్-జీరో కర్బన ఉద్గారాల దిశగా తీసుకెళ్లడమే పథకం ప్రధాన లక్ష్యమని మంత్రి పొన్నం తెలిపారు. ఈ పథకం పెట్రోల్, డీజిల్ వాహనాల వల్ల వెలువడే వాయు, శబ్ధ కాలుష్యాలను, ఆటోడ్రైవర్లకు భారంగా మారిన ఇంధన వ్యయాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. రవాణా శాఖ గణాంకాల ప్రకారం క్యూర్ ప్రాంతంలో ఈ పథకానికి అర్హత కలిగిన 18,766 ఆటో రిక్షాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో 11,254 డీజిల్ ఆటోలు కాగా, పెట్రోల్ ఆటోలు 7,512 ఉన్నాయని వివరించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారు ఈ పథకం ద్వారా తన పెట్రోల్ లేదా డీజిల్ ఆటోను రెండు మార్గాల్లో ఎలక్ట్రిక్ ఆటో రిక్షాగా మార్చుకోవచ్చని, ప్రభుత్వం నుంచి రూ.1.50 లక్షల దాకా ఆర్థిక సాయం అందుతుందని మంత్రి చెప్పారు. తమ ప్రస్తుత ఆటో రిక్షా ఛాసి?సను కొనసాగించాలనుకునే లబ్ధిదారులు ఏఐఎస్-123 ఆమోదించిన ఎలక్ట్రిక్ కిట్‌ను ఉపయోగించుకొని తమ వాహనాన్ని ఈవీగా మార్చుకోవచ్చు. ఈ విధానంలో కిట్ ఖర్చు, ఇన్‌స్టలేషన్, ప్రామాణిక ఫిట్‌మెంట్ ఉపకరణాల ఖర్చుతో కలిపి రూ.1.50 లక్షల వరకు లేదా వాస్తవ వ్యయం- ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయంగా అందిస్తుందని పొన్నం తెలిపారు. తమ పాత పెట్రోల్ లేదా డీజిల్ ఆటోను పూర్తిగా అప్పగించి కొత్త ఎలక్ట్రిక్ ఆటో రిక్షా కొనుగోలు చేయాలనుకునే లబ్ధిదారులకు కూడా ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుంది. ఫ్యాక్టరీలో తయారైన, టైప్ అప్రూవ్డ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ త్రీ వీలర్ కొనుగోలుకు రూ.1.50లక్షల స్థిర సబ్సిడీ అందిస్తామని మంత్రి పొన్నం చెప్పారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే అవకాశం

**- సమానత్వం, భాగస్వామ్యానికి ప్రతీక - సీతారాం ధూళిపాళ అధ్యక్షులు**

**- పంచవటి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మణికొండ**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 16:** జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే అవకాశం ప్రతి పౌరుడికి ఎంతో గర్వకారణం. అది దేశం పట్ల గౌరవం, బాధ్యత, దేశభక్తి, సమాజంలో తన భాగస్వామ్యాన్ని చాటుకునే ఒక ప్రత్యేకమైన అనుభూతి.సాధారణంగా మన దేశంలో ఇప్పటికీ వలస పాలనా కాలం నాటి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, సంస్థ అధిపతి లేదా ప్రముఖ వ్యక్తి, ఎ్కా చేత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే పద్ధతి ఉంది. ప్రముఖులను గౌరవించడంలో తప్పులేదు. అయితే ప్రజాస్వామ్యానికి అసలైన అర్థం సమానత్వం, భాగస్వామ్యం, ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించడం .పంచవటి కాలనీ =ౌా దీనికి భిన్నమైన, ప్రజాస్వామ్య స్ఫూర్తితో కూడిన సంప్రదాయాన్ని గత 6--7 సంవత్సరాలుగా కొనసాగిస్తోంది. కాలనీలోని సీనియర్ సిటిజన్లకు వరుసగా ఒక్కొక్కరికి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే అవకాశం కల్పిస్తున్నాం.ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు. అధిపత్యాన్ని చూపించడం కాకుండా సమానత్వాన్ని గౌరవించే, ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఒక గొప్ప ప్రజాస్వామ్య సంప్రదాయం. సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్న =ౌాలు మరియు పౌర సమాజ సంస్థలు (Civil Society Organisations) ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే ముఖ్యమైన అట్టడుగు స్థాయి సంస్థలు. ఇవి భారత రాజ్యాంగంలోని 74వ సవరణ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజల భాగస్వామ్యాన్ని, స్థానిక స్థాయి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించగలవు.సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలంటే, కేవలం పదవిలో ఉన్నవారికి లేదా ఎ్ాలకు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడికి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే, బాధ్యత తీసుకునే, గౌరవం పొందే అవకాశం కల్పించాలి.ప్రజాస్వామ్యం అంటే కేవలం ప్రాతినిధ్యం కాదు --- ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం కూడా.ప్రతి సీనియర్ సిటిజన్, ప్రతి నివాసి, ప్రతి సభ్యుడికి సమాజ సేవలో పాల్గొనే అవకాశం కల్పిద్దాం. తద్వారా మన సమాజంలో సమానత్వం, గౌరవం, బాధ్యత మరియు భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.సమాన భాగస్వామ్యం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది.భాగస్వామ్యం బాధ్యతను పెంచుతుంది. బాధ్యతాయుతమైన ప్రజలు బలమైన సమాజాన్ని నిర్మిస్తారు.పంచవటి కాలనీ =ౌా కొనసాగిస్తున్న ఈ సంప్రదాయం --- అట్టడుగు




స్థాయిలో ప్రజాస్వామ్య విలువలను ఆచరణలో చూపిస్తున్న ఒక చిన్న కానీ గొప్ప ఉదాహరణ.

## రాజీవ్ గృహకల్ప కాలనీలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 16 న్యూస్,**

అల్మాస్‌గూడ గ్రామ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో బోనాల పండుగ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డితో పాటు ఆలయ కమిటీ సభ్యులు యాదయ్య గౌడ్, విజయ్, బాబ్జి, నర్సింహ, శామ్, దవళయ్య తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంటి, వంశీ, అనిల్, శివ, వినోద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**అనంతగిరి ఆగస్టు 16 (మీడియా టుడే)–:**

అనంతగిరి మండల పరిధిలో వెంకటరాంపురంలో గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి, వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఎగరని కొమరబండ-1 అంగన్వాడీ కేంద్రం

### జెండా పండుగ వేళ తాళంతో దర్శనమిస్తున్న వైనం

**కోదాడ, ఆగష్టు 16 (మీడియా టుడే)–:**




దేశం మొత్తం 80 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేట్ కార్యాలయాలలో, వివిధ యూనియన్ సంఘాలు, ఇతరత్రా ప్రాంతాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జెండా ఎగరవేసి జరుపుకుంటున్న సంగతి తెలిసినదే. కానీ దానికి విరుద్ధంగా కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో ని అంగన్వాడి మొదటి సెంటర్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను మరిచారు. ఘనంగా జెండా పండుగ జరపాల్సిన రోజున ఈ అంగన్వాడి సెంటర్ భిన్నంగా మూత వేసి తాళాలతో దర్శనం ఇవ్వడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తూ ఈ తీరును విమర్శిస్తున్నారు, దేశం గర్వించదగ్గ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగన్వాడీ సిబ్బంది గౌరవించకుండా అంగన్వాడీ కేంద్రానికి తాళం వేస్తూ వేడుకకు దూరంగా ఉండటం పలు అనుమానాలకు దారితీస్తుందిసంబంధిత అధికారిని వివరణ అడగగా జెండా ఎగర వేయకపోవడం వాస్తవమే కానీ మాకు ఎలాంటి సమాచారం లేదు సంబంధిత సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## దేశంలోని ప్రముఖ జలాశయాలలో అడుగంటిన నీటి నిల్వలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




దేశంలోని ఐదు ప్రముఖ ప్రాంతాలలోని 166 ప్రముఖ జలాశయాలలో దాదాపు 60 జలాశయాలలో ప్రస్తుతం నీటి నిల్వలు 60 శాతం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో 40 శాతం జలాశయాలలో పూర్తి సామర్థ్యంతో పోలిస్తే సగం కన్నా దిగువకు పడిపోయాయి. 166 జలాశయాలలో పూర్తి సామర్థ్యం 183.565 బిలియన్ క్యూబిక్ మీటర్ (బిసిఎం) కు గాను 59.44 శాతం అనగా 109.112 బిసిఎం నిల్వలు ఉన్నాయి. గత ఏడాది ఇదే వ్యవధిలో 135.644 నిల్వలు ఉన్నాయని కేంద్ర జల సంఘం పేర్కొన్నది. దక్షిణ ద్వీపకల్పంలో లోటు వర్షపాతం నమోదైనప్పటికీ తూర్పు మధ్యప్రదేశ్ మినహా అత్యధిక ప్రాంతాలలో సాధారణం కన్నా కొంత మెరుగైన వర్షపాతం నమోదైంది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు సాధారణంతో పోలిస్తే 12 శాతం లోటు వర్షపాతం నమోదైంది.ఉత్తర భారత్లోని 11 జలాశయాలలో నీటి నిల్వలు పూర్తి సామర్థ్యం 19.836 బిసిఎంకు గాను 50.53 శాతం అనగా 10.024 బిసిఎం అందుబాటులో ఉండగా గత ఏడాది ఇదే వ్యవధిలో 14.939 బిసిఎం నమోదయ్యాయి. తూర్పు భారత్లోని 27 జలాశయాలలో పూర్తి సామర్థ్యం 21.759 బిసిఎంకు గాను 50.83 శాతం అనగా 11.061 బిసిఎం మరియు గత ఏడాది ఇదే వ్యవధిలో 11.89 బిసిఎం ఉన్నాయి. మధ్య భారత్లోని 28 ప్రముఖ జలాశయాలలో పూర్తి సామర్థ్యంతో పోలిస్తే 48.588 బిసిఎంకు గాను 57.01 శాతం, గత ఏడాది ఇదే వ్యవధిలో 35.898 బిసిఎంకు గాను 27.7 బిసిఎం మిగిలాయి. దక్షిణ భారత్లోని 47 జలాశయాలలో నీటి నిల్వలు పూర్తి సామర్థ్యం 55.288 బిసిఎంకు గాను 54.83 శాతం కాగా గత ఏడాది ఇదే వ్యవధిలో 44.063 బిసిఎం కు గాను ఈసారి 30.316నిల్వలు అందుబాటులో ఉన్నాయి. జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు : దేశంలో ఇప్పటి వరకు రుతుపవనాల వర్షాలు సాధారణంతో పోలిస్తే 12 శాతం లోటు వర్షపాతం నమోదైంది. 5 జలాశయాలు నిండుకుండల్లా తొణికిసలాడుతుండగా మరో 17 జలాశయాలు 90 శాతం దాదాపు ఇదే పరిస్థితిలోఉన్నాయని కేంద్ర జల సంఘం వెల్లడించింది. నైరుతి రుతుపవనాల వర్షాలు గత వారం పరిస్థితి మిశ్రమ ఫలితం ఇవ్వగా 53 జలాశయాలలో పూర్తి సామర్థ్యం 38.094 బిసిఎం కు గాను 78.78 శాతం అనగా 30.011 బిసిఎంకు చేరగా గత ఏడాది ఇదే వ్యవధిలో 28.854 కు పరిమితమైంది. ఒడిశ్శా, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో సమీప భవిష్యత్తులో భారీ వర్షాలు కురవగలవని భారత వాతావరణ శాఖ సూచిస్తున్నది. ఫలితంగా జలాశయాలలో నీటి నిల్వలు పూర్తి సామర్ధం సంతరించుకోవచ్చని ఆశిద్దాం.ప్రభావితం కానున్న ఖరీఫ్, రబీ సేద్యం : దేశంలోని ఐదు ప్రాంతాలలోని మొత్తం 166 జలాశయాలలో నీటి నిల్వలు పూర్తి సామర్థ్యం 60 శాతం మాత్రమే ఉన్నాయి. మిగిలిన జలాశయాలలో సగం కన్నా దిగువకు పడిపోయిన నేపథ్యంలో కొన్ని రాష్ట్రాలలో అడపాదడపా కురిసిన వర్షాలకు పొలాలు ఇప్పటికీ పొడి బారిపోతున్నాయి. అక్టోబర్–నవంబర్లో వర్షాలు నామమాత్రంగా కురిసినట్లయితే రాబోయే రబీ సీజన్ కోసం దేశంలో కిరాణా సరుకులు, పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు తిండిగింజల ధరలు వినియోగదారులకు చుక్కలు చూపించగలవని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ విత్తిన పంటలు నవంబర్ – ఫిబ్రవరి మధ్యకాలంలో నూర్పిడి ప్రక్రియ ప్రారంభం కానుండగా దిగుబడులు మరియు ఉత్పత్తి కోసుకుపోయే అవకాశం ఉంది.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దాట్ల హై స్కూల్ కి ఐరెన్ రాక్స్ బహుకరణ

### దాట్ల మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో ఎనబై వసంతాల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం మాట్లాడుతూ ఆంగ్లేయులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో వ్యాపార నిమిత్తం వచ్చి దాదాపు రెండు వందల సంవత్సరాలు మనల్ని బానిసలుగా చేసి పరిపాలించడం జరిగిందని, మన జాతీయ నాయకులు గాంధీజీ , నెహ్రూ, లాలాలజపతి రాయ్,బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ , అల్లూరి సీతారామరాజు,చంద్రశేఖర్ అజాద్, భగత్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మితవాదులు, అతివాదుల పోరాటం ఫలితంగా మనకు ఆగస్టు 15,1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, అందుకే మనం స్వేచ్ఛగా వాయువులు పీలుస్తూ మన పరిపాలన మనం ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలించు కుంటున్నామని వివరించారు. అనంతరం దాట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మి నేని రవీందర్ పద్నాలుగు వేల రూపాయలతో ఐరెన్ రాక్స్ ను బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల, ఉప సర్పంచ్ మిడితపల్లి మధు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కొత్త ఎల్లమ్మ, వార్డు సభ్యులు పంజా నరేష్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు పేర్ల కాంతారావు, యువజన సంఘం అధ్యక్షులు కృష్ణ మోహన్ రాజు , గ్రామ ఇంజనీర్ ఎం డి జహంగీర్,గ్రామ పెద్దలు , ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం పాషా,ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న రమేష్, సునీత, ప్రేమ్ కుమార్,రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి రిషిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 80వ భారత స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**- ప్రతిభకు ఘన సత్కారం**

**టీజీఎస్‌పీడీసీఎల్ ప్రతిభకు ప్రోత్సాహం సమర్థవంతమైన సేవకు గుర్తింపు!**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 16:**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా టీజీఎస్‌పీడీసీఎల్ ఉద్యోగులు మెరిటోరియస్ అవార్డులు అందుకోవడం ఎంతో గర్వకారణం. ఉద్యోగుల సమర్థవంతమైన పనితీరు, అంకితభావం, నిబద్ధత మరియు వినియోగదారులకు అందిస్తున్న సంతృప్తికరమైన సేవలకు ఈ అవార్డులు ప్రతీకగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా జవీణ శ్రీ జితేష్ వి. పాటిల్, ౱ూా తన సందేశం ద్వారా "ప్రతి ఉద్యోగి తన విధులను మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రతి వినియోగదారుడి సంతృప్తినే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి అని అన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి అందించే సేవ ఎంతో విలువైనది. అత్యుత్తమ సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ నా అభినందనలు తెలియచేశారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలను అందిద్దాం"అని అన్నారు.

సర్కిల్ వారీగా మెరిటోరియస్ అవార్డు గ్రహీతలు

**(1): హబ్సిగూడ సర్కిల్**

AE -- Operation, Peerjadiguda AE -- Operation, Chilkanagar

AE -- Operation, Kushaiguda

**(2): సిద్దిపేట సర్కిల్**

AE -- Operation, Siddipet Town-2

Lineman -- Operation, Dubbaka Sub-Division

**(3): నల్గొండ సర్కిల్**

ADE -- Operations, Towns Sub Engineer -- Nalgonda Circle

JAO -- ERO, Nampally Sub-ERO Artisan -- Division Office, Nalgonda

Lineman -- Nalgonda Circle

**(4):వికారాబాద్ సర్కిల్**

JAO -- ERO, Tandur Line Inspector -- Operation, Parigi

Assistant Lineman -- Operation, Bantaram

Assistant Lineman -- Basheerabad

**(5): మహబూబ్‌నగర్ సర్కిల్**

Divisional Engineer -- Operation, Mahboobnagar

AEE -- Civil, Mahboobnagar Assistant Divisional Engineer Addl. Assistant Engineer Junior Accounts Officer Senior Assistant Office Subordinate Assistant Linemen Artisan Grade-II Lineman

ఇలాంటి అధికారులు మరియు సిబ్బంది ప్రతిభే సంస్థకు బలం... మీ సేవే వినియోగదారుల సంతృప్తికి మార్గం. మెరిటోరియస్ అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు!అని అన్నారు.పై జాబితాలో పేర్లు/పదవులు ప్రస్తావనకు రాని అన్ని అవార్డు గ్రహీతలకు కూడా ప్రత్యేక అభినందనలు. ప్రతి ఉద్యోగి చేసిన కృషి సంస్థకు విలువైనదే.

## భక్తరామదాసుసర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుద్ధారంగ్రామంలో హరితహారం పాఠశాల ఆవరణలోమొక్కలనా టినసర్పంచ్ సత్యం



నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బుద్ధారం పాఠశాలలో గ్రామపంచాయతీ సర్పంచ్ మేళ్లచెరువు సత్యం మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్నిప్రారంభించారు. నేలకొండపల్లిలోని మల్లికార్జున మెడికల్ అధినేత ఓరుగంటి నారాయణరావు మామిడి మొక్కలనుఉచితంగాఅందించారు.గ్రామ సభ్యులకు సర్వీస్ సొసైటీఆధ్వర్యంలోమొక్కలను పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య. సెక్రటరీ గేల్లా వెంకటరమణ గుప్తా. కోశాధికారిదండారవీంద్రబాబు. హరితహారం చైర్మన్ ఓరుగంటి నారాయణరావు. గేల్లా జగన్మోహన్రావు.ఎలమద్ది లెనిన్ ఏటుకూరి వెంకట రామారావు. పొన్నగాని శ్రీనివాస్. కొడారు వెంకటాచారి.నంచర్ల దేవి ప్రసాద్. షేక్ ఖాసిం సాహెబ్. కాకాని ధనమూర్తి.ఆరేకట్ల గురవయ్య.ఆరేకట్లకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచు పెళ్లికి పెళ్లి కానుక అందజేత

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 16**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి ాజీ= ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పహిల్వాన్ పూరం గ్రామానికి చెందిన రాగీరి శిరీష, వెంకటేష్ గౌడ్ ల కుమార్తె శ్రీజ వివాహ మహోత్సవం వలిగొండలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారి కుటుంబ సభ్యులకు AJR ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 10,000/– రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పెద్దలు ఎజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 16 :**

మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని రామ చంద్రాపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం.. రామచంద్రాపురం పరిధిలోని శ్రీనివాస్ కాలనీ లో ఓ దేవాలయంలో పనిచేస్తున్న వడ్ల సాయిలు (60) అనే వ్యక్తి మైనర్ బాలికతో దేవాలయం ఆవరణలో రాత్రి సమయంలో అసభ్యకర రీతిలో ఉన్నట్లు కొందరు శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు గమనించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడుని అరెస్టు చేసి రిమాండ్ చేశారు.

## మాధవరావు పల్లి గ్రామ సర్పంచ్ రొడ్డ కృష్ణయ్య ఔదార్యం

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి ఆగస్టు 16**



వనపర్తి జిల్లా పానుగల్ మండలం మాధవరావుపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు అధికంగా ఉండడం విద్యుత్తు సరఫరా అయ్యే లైన్ వైర్లు కిందికి ఉండటం వల్ల ప్రమాదం జరుగుతుందని గమనించిన గ్రామ ప్రజలు గ్రామ సర్పంచికి తెలిపినారు విషయం గమనించిన గ్రామ సర్పంచ్ రొడ్డ కృష్ణయ్య ఈ రోజు జె.సి.బి తో రోడ్డు కిరువైపులా ఉన్న చెట్లను తొలగించి విద్యుత్తు సరఫరా అయ్యే కరెంటు వైర్లను సరి చేయడం జరిగింది గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసినారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ స్వాతి మౌలాలి గ్రామస్తులు పాల్గొన్నారు, ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్ని అవసరాలు తీరుస్తానని గ్రామ సర్పంచి రొడ్డ. కృష్ణయ్య తెలిపినారు

## భైంసా బుద్ధ విహార్‌లో ఘనంగా బుద్ధ వందన కార్యక్రమం

భైంసా ఆగస్టు 16 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



పట్టణంలోని బుద్ధ విహార్ వద్ద విహార్ టీం ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి, పుష్పాలు సమర్పించి బుద్ధ వందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్‌కు చెందిన రమేష్ గడ్పాలే ఆధ్వర్యంలో విహార్‌కు విచ్చేసిన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బౌద్ధాచార్య పాండురంగ్ జాదవ్ మాట్లాడుతూ బుద్ధుని బోధనలు మానవ సమాజానికి శాంతి, సమానత్వం, సోదరభావాన్ని అందిస్తాయని, ప్రతి ఒక్కరూ బుద్ధుని మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం బుద్ధ విహార్ కమిటీ సభ్యుడు అనిల్ కరండే కుమారుడు సమ్యక్ కరండే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కాంస్య పతకం సాధించిన సందర్భంగా బుద్ధ విహార్ కమిటీ సభ్యులు అతడిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సమ్యక్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ సభ్యులు, విహార్ టీం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో జరిగే మాలల గర్జనను జయప్రదం చేయండి

**నేలకొండపల్లి మండల మాల మహానాడుఅధ్యక్షుడు**

**బట్ట పోతుల ప్రకాశం**



**నేలకొండపల్లి ఆగస్టు 16 మీడియట్ టుడే ప్రతినిధి**

నేడు ఖమ్మం కలెక్టరేట్ ధర్నా చౌక్.వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి మాల మహానాడునాయకులు కార్యకర్తలు. విద్యార్థులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండలం మాల మహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం పిలుపునిచ్చారు. ఆదివారం నెలకొండపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లరద్దు. మాలలకు విద్యలో సీట్లు తగ్గటం ఉన్న త విద్య అవకాశాలు కోల్పోవడం. ఉద్యోగాలలో భారీ నష్టం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లు లో మాలలకు చాలా అన్యాయం జరిగిందని. మాలలను 22వ రోస్టర్ పాయింట్లకు నెట్టు వేయడం మాలలను సామాజిక న్యాయానికి దూరం చేయటం వంటి వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. వర్గీకరణ వలన మాలల సామాజిక న్యాయానికి భంగం వాటిల్లుతుందని. మాలలవిద్యవెనకపాటుతనాన్ని పరిగణలోకి తీసుకోవాలని మాలలకు న్యాయం చేయాలని కోరుతూ ఈ ధర్నా కార్యక్రమం చేస్తున్నట్లు ప్రకాశం చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మాల మహానాడు మాజీ అధ్యక్షుడు వైరం సుందర్రావు. ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు. నాయకులు గంటేల క్రీస్తు దాసు. దుంపల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా స్కేటింగ్ ర్యాలీ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం స్పీడ్ స్కేటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో స్కేటింగ్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అకాడమీ కోచ్ నాగిశెట్టి శివ సాయి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో చిన్నారుల నుంచి యువ స్కేటర్ల వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా కేవలం 4 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారి స్కేటర్లు కూడా పాల్గొని దేశభక్తిని చాటారు. జాతీయ జెండాలు చేతబట్టి, దేశభక్తి నినాదాలతో స్కేటర్లు ర్యాలీలో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని యువతలో, చిన్నారుల్లో పెంపొందించడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమని కోచ్ నాగిశెట్టి శివ సాయి కృష్ణ తెలిపారు. ర్యాలీ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన స్కేటింగ్ క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు నిర్వాహకులకు ఖమ్మం స్పీడ్ స్కేటింగ్ అకాడమీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "దేశభక్తితో పాటు క్రీడా స్ఫూర్తిని ప్రతి చిన్నారిలో పెంపొందించడమే మా లక్ష్యం" అని కోచ్ నాగిశెట్టి శివ సాయి కృష్ణ పేర్కొన్నారు.

# ఐవోఎంటీ కమ్యూనికేషన్‌పై పరిశోధనకు పీహెచ్.డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 16 :**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకుడు షేక్ జానీ బాషా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సురక్షిత ఐవోఎంటీ కమ్యూనికేషన్ కోసం శక్తి సామర్థ్యం గల, డేటా గోప్యతా పరిరక్షణ, ప్రమాణీకరణ పథకం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఈఈసీఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీతా పాండా ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, సకాలంలో విశ్లేషణ, రోగి సంరక్షణ కోసం ఆరోగ్య సంరక్షణ సర్వర్లకు సురక్షితమైన ప్రసారాన్ని నిర్ధారిస్తూనే, వైద్య డేటాను శక్తి-సమర్థవంతంగా సేకరించడానికి వీలు కల్పించే ఒక సమీకృత ఫ్రేమ్ వర్కును ప్రతిపాదిస్తుందని తెలియజేశారు. పరిశోధనలో భాగంగా, డాక్టర్ జానీ బాషా డబ్ల్యు బి ఏ ఎన్ ల కోసం ఎనర్జీ అవేర్ లింక్ ఎఫిషియంట్ రూటింగ్ ( ఈ ఏ ఎల్ ఈ ఆర్ - డబ్ల్యూ) అనే ఒక వినూత్న రూటింగ్ ప్రోటోకాల్ ను అభివృద్ధి చేశారన్నారు. ఇది మిగిలిన శక్తి దూరం, లింక్ నాణ్యత, హాప్ కౌంట్ వంటి అంశాల ఆధారంగా అత్యంత సమర్థవంతమైన కమ్యూనికేషన్ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా డేటా ప్రసారాన్ని ఆప్టిమైజ్ చేస్తుందని తెలిపారు. ఈ విధానం వైర్ లెస్ బాడీ ఏరియా నెట్ వర్కులలో ( డబ్ల్యు బి ఏ ఎన్ లలో) నెట్ వర్క్ జీవితకాలాన్ని, కమ్యూనికేషన్ విశ్వసనీయతను మెరుగుపరుస్తుందన్నారు. ఈ పరిశోధన, ఇంప్రూవ్డ్ చింప్ ఆప్టిమైజేషన్ అల్గారిథం ( ఐ సి హెచ్ ఓ ఐ ) ద్వారా ఆప్టిమైజ్ చేసిన హైబ్రిడ్ ఏ ఈ - బి ఐ ఎల్ ఎస్ టి ఎం క్లాసిఫైయర్ ను ఉపయోగించి సింక్ నోడ్ల కోసం ఒక అధునాతన ప్రమాణీకరణ యంత్రాంగాన్ని కూడా పరిచయం చేసిందని పేర్కొన్నారు. గోప్యత, భద్రతను మరింత బలోపేతం చేయడానికి, క్రోనెకర్ ఉత్పత్తి ఆధారంగా ఒక ఆప్టిమైజ్ చేసిన క్రిప్టోగ్రాఫిక్ కీ జనరేషన్ పద్ధతిని అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇది డేటా సమగ్రత, గోప్యతను కాపాడుతూనే, సింక్ నోడ్లు, సర్వర్ల మధ్య సురక్షితమైన ఆరోగ్య సంరక్షణ డేటా మార్పిడిని నిర్ధారిస్తుందన్నారు. డాక్టర్ జానీ బాషా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.ఎం.ప్రశాంత, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దరిపల్లి లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

స్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ । పాలిటెక్నిక్ । ఎంబీఏ । ఎంటెక్) నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం ప్రాంగణం దేశభక్తి గీతాలతో మారుమ్రోగింది. ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ జెండా ఎగరవేసి, గౌరవ వందనం స్వీకరించారు. తరువాత తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ -- "మన దేశ స్వాతంత్ర్యం అనేది మన మహానాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపార త్యాగాల ఫలితం. వారు తమ ప్రాణాలు అర్పించి సాధించిన ఈ స్వేచ్ఛను మనం కాపాడుకోవడం, మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం యువత ప్రధాన కర్తవ్యం. క్రమశిక్షణ, సమయపాలన, సమాజ సేవ వంటి విలువలను ఆచరిస్తే మాత్రమే భావితరాలకు ఒక సమృద్ధమైన దేశాన్ని అందించగలుగుతాము" అని అన్నారు. ఈ సందర్భంగా అందరి చేత ప్లాస్టిక్ అవేర్నెస్ మరియు హర్ గర్ తిరంగ మీద ప్లేడ్జి విద్యార్థుల చేత కళాశాల ప్రిన్సిపల్ చేయించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, క్యాంపస్ ను గ్రీన్ క్యాంపస్ గా మార్చటం గురించి అందరికి సూచనలు చేశారు. జెండా ఎగర వేసిన అనంతరం కళాశాల ఎన్ సీసీ విద్యార్థులు అద్భుతమైన గౌరవ వందనం ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, కవితలు, నృత్యాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దేశభక్తి ఉత్సాహాన్ని పంచుకున్నారు. కార్యక్రమం ముగింపులో స్వీట్లు పంచి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రిపల్లి కళాశాల నందు భవిష్యత్తులో వచ్చే ఉద్యోగాలకి అవసరమైన కోర్సులు గుర్తించి వాటిని నూతనంగా పాలిటెక్నిక్ డిప్లమా, బి.టెక్ మరియు ఎంటెక్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్, నెట్వర్క్, క్లౌడ్ కంప్యూటర్ అండ్ బిగ్ డేటాలి ప్రవేశపెట్టి తద్వారా ఖమ్మం పట్టణ మరియు రూరల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థుల ప్లేస్మెంట్ లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన అవుట్ డోర్ గేమ్స్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో



అండ్ ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, చెస్ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానం వచ్చిన వారికి కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ వెంకట్, వివిధ విభాగాల అధిపతులు వెంకట్రావు, పుల్లయ్య, నీలిమ, డిప్లొమా ఇన్చార్జ్ ఉమారాణి, బి.టెక్ మానస, టీచింగ్ స్టాఫ్ రవళిక, విజయ భవాని, చంద్రకళ, ప్రియ, రమేష్, శ్రీను, రమ్యశ్రీ, కళాశాల సిబ్బంది ప్రవీణ్, ప్రసన్న, రెహమతి, శంకర్, లావణ్య, రజియా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# లక్ష్మీపురం వద్ద 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 16)**

మహబుబాబాద్ జిల్లా గూడూర్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గూడూర్ పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అందిన నమ్మదగిన సమాచారం మేరకు లక్ష్మీపురంలోని సిద్ధి వినాయక రైస్ మిల్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ లీలాండ్ వాహనం నంబర్ టీఎ-08-ఖజీ-7989లో అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించారు. మొత్తం 25 క్వింటాళ్ల బియ్యం విలువ సుమారు రూ.75,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. బియ్యాన్ని వాహనంతో సహా స్వాధీనం చేసుకుని, కొర్రా వెంకన్న (24), తండ్రి బాలు, చిర్రకుంట తండాకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో పొనుగోడు గ్రామానికి చెందిన మేడి మల్లేశం (49), తండ్రి శంకరయ్య పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించేందుకు తరలించినట్లు వెల్లడైనట్లు తెలిపారు. ఈ బియ్యాన్ని లక్ష్మీపురంలోని సిద్ధి వినాయక రైస్ మిల్ యజమానులు సామ వెంకట్ రెడ్డి, షేక్ అంకుష్లకు అప్పగించేందుకు తీసుకువచ్చినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత వ్యక్తుల పాత్రపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ కొనసాగిస్తున్నారు. పేదలకు ప్రభుత్వం సరఫరా చేసే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని గూడూర్ పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం


**హెలిప్యాడ్ వద్ద మంత్రులతో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన నీలం మధు..**

**సంగారెడ్డి వేదికగా స్మార్ట్ రేషన్ కార్డు, మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న నీలం మధు..**

**చిట్కుల్, రుద్రారం లబ్ధిదారులకు సీఎం చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 16 :**

సంగారెడ్డి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. కంది ఐఐటి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి నీలం మధు పుష్పగుచ్ఛం అందించి, సాదరంగా ఆహ్వానించారు. మంత్రులు, ముఖ్య కాంగ్రెస్ నేతలతో కలిసి వచ్చిన నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి సంగారెడ్డి ఐ బీ గెస్ట్ హౌస్ వద్ద జగ్గారెడ్డి, నిర్మలా జగ్గా రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్, మంత్రులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి అంబేద్కర్ స్టేడియంలో సభ ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనరసింహ,వివేక్ వెంకటస్వామి, ప్రజాప్రతినిధులతో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ వేదికపై నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, నియోజకవర్గాల అభివృద్ధి పనులపై చర్చించారు. గత పదేండ్లలో అప్పటి కె సిఆర్ ప్రభుత్వం పేద ప్రజలను విస్మరిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షలాది మంది పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను అందించిన విషయం గుర్తు చేశారు. సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు నియోజకవర్గం నుండి చిట్కుల్ కి చెందిన సంగన్నగారి సంతోష, రుద్రారంకి చెందిన కృష్ణవేణి లకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన దిశానిర్దేశం సభలో విశేష ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమాలలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాట్సాఫ్ ట్రాఫిక్ ఎస్.ఐ. మల్లేష్ అంటున్న జగిత్యాల జనులు



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 16**

జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ. మల్లేష్ పనితీరు పట్ల జగిత్యాల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రతిరోజు నిబద్ధత తో విధులు నిర్వహిస్తూ వాహనదారులకు సరైన సూచనలు ఇవ్వడమే కాకుండా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులను అందుకు అనుగుణంగా వారి అభిప్రాయాలను మార్చుతూ అందరి మన్ననలు అనుకుంటున్నా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ శనివారం రోజున రాత్రి విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇంకో అడుగు ముందు చేశారనే చెప్పవచ్చు.. వివరాల్లోకి వెళితే కుటుంబ కలహాలతో విసుకు చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకోవాలని మాత్రలు మింగిన వ్యక్తిని కాపాడి అందరి ప్రశంసలు అందుకున్నాడు.. భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలతో మానసికంగా విరక్తి చెందిన వ్యక్తి మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు..అది గమనించిన ఆయన భార్య అతనిని తీసుకొని ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా ఆయన నడుపుతున్న వాహనం అదుపుతప్పినట్లు తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పరిస్థితిని తెలుసుకొని అతనిని ఇలా ప్రవర్తించడం సరికాదని మందలించి ఆసుపత్రికి పంపించి అతని ప్రాణాలు కాపాడినాడు..ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ చేసిన పనికి జగిత్యాల ప్రజలు హాట్సాఫ్ పోలీస్ అంటున్నారు

# వాజపేయి వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు



**జగిత్యాల మీడియా టుడే– ఆగస్టు 16**

జగిత్యాల: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజపేయి దేశ సేవకు, జాతీయ రాజకీయాలకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. జనసంఘ్ నాయకుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, భారతీయ జనతా పార్టీ తొలి జాతీయ అధ్యక్షుడిగా, అనంతరం మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా దేశానికి విశిష్టమైన సేవలందించారని గుర్తుచేశారు.వాజపేయి ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, జాతీయ భద్రత, మౌలిక వసతుల అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. రాజకీయ విభేదాలకు అతీతంగా అన్ని వర్గాల గౌరవాన్ని పొందిన ఆయన ఋషితుల్య వ్యక్తిత్వం, అద్భుతమైన వాగ్ధాటి, దేశభక్తి, నైతిక విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, నారేందుల శ్రీనివాస్, ఎండీ శమీయుద్దీన్, సిరిపురం గంగారాం, గదసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సంపత్‌రావు, అమునగంటి రాజన్న, శిల గంగారాం, తునిక అంజన్న తదితరులు పాల్గొన్నారు."దేశ సేవకు అంకితమైన వాజపేయి జీవితం.. తరతరాలకు స్ఫూర్తిదాయకం" అని నాయకులు పేర్కొన్నారు.

# వినియోగంలోకి గరిడేపల్లి ఆర్టీసీ బస్టాండ్

**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 16:**

ఎట్టకేలకు గరిడేపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని బస్ స్టేషన్లను వినియోగంలోకి తేవాలన్న మంత్రి ఆదేశాలతో, అధికారులు నిధులు మంజూరు చేసి బస్టాండ్ ను సిద్ధం చేశారు.తొలగిన ప్రయాణికుల కష్టాలుగతంలో షాపుల ముందు వేచి చూసే ప్రయాణికులకు, ఇప్పుడు బస్టాండ్ లోని నీడ, విశాలమైన ఆవరణ, చెట్లు ఎండ, వానల నుండి ఉపశమనం కలిగిస్తున్నాయి.ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంపోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుపై బస్సులు ఆగడం వల్ల కలిగే ట్రాఫిక్ జామ్ సమస్యకు బస్టాండ్ ప్రారంభంతో తెరపడింది.తీరని డివైడర్ సమస్య ఎన్ హెచ్ 167 అధికారుల నిర్లక్ష్యం వల్ల బస్టాండ్ వద్ద ఒకవైపే యూటర్న్ ఉంది. దీనివల్ల కోదాడ నుండి మిర్యాలగూడ వైపు వెళ్ళే బస్సులు బస్టాండ్ లోకి రావడానికి ఇబ్బంది పడుతున్నాయి.డ్రైవర్ల నిర్లక్ష్యంపై ప్రయాణికుల ఆగ్రహంబస్టాండ్ ప్రారంభమైనా, కొన్ని బస్సులు లోపలికి రాకుండా వెళ్ళిపోతుండటం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.కనీస సౌకర్యాల ఏర్పాటుకు దాతల ముందడుగుబస్టాండ్ లో మహిళలకు టాయిలెట్లు, సిసి రోడ్డు వంటి కనీస సౌకర్యాల ఏర్పాటుకు దాతలు ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం కూడా నిధులు కేటాయించాలని కోరిక .అధికారుల హామీలు డిపో మేనేజర్ వివరణ,అన్ని



బస్సులు బస్టాండ్ లోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. నిర్లక్ష్యం వహించే డ్రైవర్లపై చర్యలు తప్పవు అన్నారు.ఎస్సై: ప్రయాణికులు పోలీస్ స్టేషన్ వద్ద కాకుండా బస్టాండ్ లోనే బస్సులు ఎక్కాలి. ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి కోరారు.

# ఎన్నో విశిష్టతలు కలిగిన మాసం శ్రావణమాసం

**నెల రోజుల పాటు భగవన్నామ స్మరణలో గడుపుదాం**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**


**గజ్వేల్ ఆగష్టు 16మీడియా టూ డే**

శ్రావణమాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుందని నెల రోజుల పాటు భగవన్నామ స్మరణతో ప్రతి దేవాలయం మారుమోగుతుందని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసంలో చేసే ఏలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందని పూజలు నోములలో భక్తులు మునిగి తేలుతారన్నారు. శ్రావణ మాసం అంటే శుభమాసం. శ్రావణ మాసాన్ని నభో మాసం అని కూడా అంటామని నభో అంటే ఆకాశం అని అర్థం అన్నారు. ఈ నెలలో వచ్చే సోమవారాలు మంగళవారాలు శు క్రవారాలు శనివారాలు ఎంతో పవిత్రమైనవన్నారు. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పర్వదినాలు జంధ్యాల



పౌర్ణమి కృష్ణాష్టమి, పోలాల అమావాస్య నాగ పంచమి, పుత్రదా ఏకాదశి దామోదర ద్వాదశి, వరహ జయంతి హయగ్రీవ జయంతి ఇలా అనేక పండుగలు వస్తాయని ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న మాసం ఈ శ్రావణమాసం అన్నారు.

# బీరంగూడలో ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్ట



**అమీన్పూర్, ఆగస్టు16 (మీడియా టుడే):**

అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని బీరంగూడ డివిజన్ ఇస్కబావి శ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నాగదేవత, శివలింగ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ముగింపు కార్యక్రమానికి పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకుడు మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంతో పరిసర ప్రాంతమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అండర్ - 17 చెస్ లో బోధన్ విద్యార్థుల సత్త

**మీడియా టుడే: బోధన్ । ఆగస్టు 16 । నిజామాబాద్ జిల్లా:**



నిజామాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అండర్-17 జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్ టోర్నమెంట్--2026లో బోధన్‌కు చెందిన సాయి సామల చెస్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలుర విభాగంలో రిష్విక్ బొర్రొల్లా జిల్లా ప్రథమ స్థానం సాధించి ఛాంపియన్‌గా నిలవగా, గౌరంగ అశోక్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. వ్యూహాత్మక ఆలోచన, ఏకాగ్రత, సమయ పాలనతో వీరు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. ఒకే అకాడమీకి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అకాడమీ కోచ్, కోఆర్డినేటర్ సాయిబాబా సామల విద్యార్థులను అభినందించారు. నిరంతర సాధన, క్రమశిక్షణ, టోర్నమెంట్ అనుభవమే విజయానికి కారణమని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రా. రాణించేలా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. విజేతలను తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందించారు...

# మేడారంలో వనదేవతలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**చేయూత పింఛన్ల చెక్కుల పంపిణీ, వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి ముచ్చట**



**ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి ఆగష్టు16(మీడియా టుడే)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలోని ప్రముఖ గిరిజన పుణ్యక్షేత్రం మేడారంలో పర్యటించారు. బిచ్కుంద నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రికి గిరిజన పూజారులు సాంప్రదాయ డోలు వాయిద్యాలు, గిరిజన సంప్రదాయాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. మేడారంలోని వనదేవతలు సమ్మక్క--సారలమ్మల గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వనదేవతలను ప్రార్థించారు. తన మొక్కులలో భాగంగా వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు.24 మంది మహిళలకు చేయూత పింఛన్ల పంపిణీగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత సామాజిక భద్రత పింఛన్లను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున అందించే పింఛన్లకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.వాటర్ ప్లాంట్ ప్రారంభంమేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భక్తులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు.మహిళా సంఘాల సభ్యులతో సీఎం ముచ్చటఅనంతరం ఆలయ ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముచ్చటించారు. మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు, వారి ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.అనంతరం ముఖ్యమంత్రి మేడారం నుంచి ములుగుకు తిరుగుపయనమయ్యారు.ఈ పర్యటనలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, మురళి నాయక్,దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, సెర్ప్ సీఈఓ దివ్య, మేడారం ఈఓ వీరస్వామి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


# బీజేవైఎం ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా మంత్రి అరుణ్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 16**



భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా గాలిపెల్లి గ్రామానికి చెందిన మంత్రి అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ విషయాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు భూమల అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామక నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.పార్టీ శ్రేణులంతా ఈ నిర్ణయాన్ని స్వాగతించి,పార్టీ బలోపేతానికి ముందుకు తీసుకువెళ్లాలని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపిన మంత్రి అరుణ్. బీజేవైఎం మండల అధ్యక్షుడిగా తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు మంత్రి అరుణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ,మండలంలో యువతను పార్టీ వైపు ఆకర్షించేలా శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్) ఆగష్టు 16 న్యూస్**

జూబ్లీహిల్స్‌లోని జీ=జ కన్వెన్షన్ హాల్‌లో ప్రముఖ సినీ నిర్మాత శ్రీ బండ్ల గణేష్ గారి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, సినీ రంగానికి చెందినవారు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రముఖ సినీనటి శ్రీలీల చేతుల మీదుగా ఘనంగా పీహెచ్‌టీ మార్కెట్ ప్రారంభం

**- 210 దుకాణాలతో ఉప్పల్‌లో నూతన వస్త్ర, ఆభరణాల మార్కెట్**

**- ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు నేరుగా.. సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు**



**ఉప్పల్, ఆగస్టు 16 (మీడియా టుడే ప్రతినిధి)**

ఉప్పల్ బస్టాండ్ ఎదురుగా 210 దుకాణాలతో ఏర్పాటు చేసిన పీహెచ్‌టీ మార్కెట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సినీనటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్‌ను ప్రారంభించారు. చేనేత, వస్త్రాలు, దుస్తులు, ఆభరణాలు తదితర ఉత్పత్తులు ఒకే చోట లభించేలా మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.పీహెచ్‌టీ మార్కెట్ మేనేజింగ్ పార్ట్‌నర్స్ గడ్డం వెంకటేష్, గుజ్జ సత్యం, వనం నరసింహ, గోషిక కృష్ణ, చిరందాస్ ధనుంజయ మాట్లాడుతూ.. ఉత్పత్తిదారుల నుంచి నేరుగా వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడమే లక్ష్యమన్నారు. మార్కెట్‌లో చీరలు, చేనేత, ఖాదీ, మహిళలు, పురుషులు, చిన్నారుల దుస్తులు, టైలరింగ్, ఫ్యాన్సీ, బంగారు ఆభరణాలు, హస్తకళల దుకాణాలు ఉన్నాయని తెలిపారు. శ్రీలీల మార్కెట్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారవేత్తలు, దుకాణ యజమానులు, వినియోగదారులు, అభిమానులు పాల్గొన్నారు.

# కడసారి తోడుగా నిలిచిన మానవతా నిర్ణయం

**భావనందపూర్‌కు ఉచిత వైకుంఠ రథం**

**సర్పంచ్ సత్తమ్మ రమేష్**

**గ్రామ అభివృద్ధితో పాటు మానవతా సేవకు ప్రాధాన్యం**

**మర్కూక్ ఆగష్టు 16మీడియా టూ డే**




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మర్కూక్ మండలం భావనందపూర్ గ్రామానికి ఉచిత వైకుంఠ రథాన్ని స్థానిక సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్ అందజేశారు.శనివారం గ్రాటూ డే మపంచాయతీ పాలకవర్గం, గ్రామ నాయకుల సమక్షంలో ఈ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అంత్యక్రియల సమయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకే ఈ రథాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి కార్యక్రమాలకు సహాయపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం అని అన్నారు.ఈ సేవా కార్యక్రమం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

మీడియా టుడే

సోమవారం,ఆగస్టు 17, 2026

# సొంత భవనంలోకి సాయి ఆయుష్ ఆసుపత్రి సేవలు

## ఆధునిక పరికరాలతో నూతన భవనం ప్రారంభం



**నిజామాబాదు ఆగస్టు 16 (మీడియా టుడే ప్రతినిధి):** ఇప్పటివరకు అద్దె భవనంలో కొనసాగిన సాయిఆయుష్ పిల్లల ఆస్పత్రి ఆదివారం సొంత భవనంలోతమ సేవలు ప్రారంభించామని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు సంకీర్త్ రావు,డాక్టర్.స్ఫూర్తి తెలిపారు. హైదరాబాద్ తరహాలో చిన్నపిల్లలకు వైద్యసేవలు అందించేందుకు ఆధునిక పరికరాలను సాయిఆయుష్ పిల్లల ఆసుపత్రిలో ఏర్పాటు చేయడంజరిగిందని వారు వెల్లడించారు. ఆదివారం ఉదయంనిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ద్వారక నగర్ లో గల సాయిఆయుష్ ఆసుపత్రి సమీపంలోని ప్రగతి ఆసుపత్రిప్రక్కన నూతనంగా నిర్మించిన భవనంలోనికిమార్చడం జరిగిందని వారు తెలిపారు.ప్రత్యేక పూజలఅనంతరం ఈ భవనంలోనే ప్రస్తుతం సేవలుఅందించబడతాయని హైదరాబాద్ కు దీటుగాఆధునిక పరికరాలతో పిల్లలకు చికిత్సలు అందించేసౌకర్యం ఏర్పాటు చేశామని అన్నారు. అనుభవం కలిగిన సిబ్బంది ఉన్నారని,చిన్న పిల్లలకుసంబంధించిన క్రిటికల్ సమస్యలతో పాటు అత్యవసరసేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయనితెలిపారు. ఇకనుండి హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా అత్యవసర సేవలు, శస్త్ర చికిత్సలకు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆసుపత్రి వైద్యులు సంకీర్త్ రావు తెలిపారు.గతంలో మాదిరిగానే ఓపి,ఐపి సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పూజా కార్యక్రమంలో ఆస్పత్రి యజమాన్యం సాగర్, శ్రీపాదరావుల తో పాటు ప్రముఖ వైద్యులు నీలం రామచందర్,జక్క రవి,దీపక్ రాథోడ్, సత్య కుమార్ స్వామి,ఇందిరా, మీనాక్షి,రామకృష్ణ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్ మృతిపై సమగ్ర విచారణకు డిమాండ్

## సహచరులు, బంధుమిత్రుల స్మృతులతో పుస్తకావిష్కరణ సభ

**- మాస్‌లైన్ పార్టీ వైఖరిపై తీవ్ర విమర్శలు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-** విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసిన రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన మృతి, చివరి రోజుల్లో ఎదుర్కొన్న పరిస్థితులపై సమగ్రంగా చర్చిస్తూ "ఓ భగ్న విప్లవ ప్రేమికుడు రాయల చంద్రశేఖర్" పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగింది. చంద్రశేఖర్ సహచరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు వివిధ విప్లవ, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన జీవితం, ఉద్యమ ప్రస్థానం, మృతి చుట్టూ నెలకొన్న సందేహాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.చంద్రశేఖర్ మృతిని కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా, ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం, ఉద్యమంలో ఎదుర్కొన్న ఒత్తిళ్లు, చివరి దశలో చోటుచేసుకున్న పరిణామాలపై లోతైన సమీక్ష అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

**"మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయి"**

సభలో మాట్లాడిన పలువురు నాయకులు రాయల చంద్రశేఖర్ మృతిపై ఇప్పటికీ అనేక ప్రశ్నలు, అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన మృతి వెనుక వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలంటే సమగ్ర విచారణ అవసరమని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులుపీ. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఏడు ప్రాంతాల్లో తిరుగుతూ విప్లవోద్యమంలో పనిచేశారని, ఆయన మృతిపై మైక్రో, మ్యాక్రో స్థాయిల్లోనూ విచారణ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన ఉద్యమ జీవితంలోని వివిధ దశలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

**"50 ఏళ్ల విప్లవోద్యమంలో డీ-క్లాసిఫికేషన్ జీవితం"**

సతీష్ చందర్ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ దాదాపు 50 సంవత్సరాల విప్లవోద్యమ జీవితాన్ని కొనసాగించారని, డీ-క్లాసిఫికేషన్ జీవితం గడిపిన వ్యక్తిగా ఆయన ప్రస్థానాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వ్యక్తిని బలహీనమైన పరిస్థితులకు నెట్టివేసే పరిస్థితులకు ఎవరు కారణమయ్యారనే అంశాన్ని కూడా సమీక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**మాస్‌లైన్ పార్టీ వైఖరిపై ప్రశ్నలు**

చంద్రశేఖర్ చివరి దశలో ఎదుర్కొన్న మానసిక పరిస్థితులపై కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ప్రదర్శించారు. మాస్‌లైన్ పార్టీతో ఆయనకు ఏర్పడిన విభేదాలు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, ఆయనను మానసికంగా కృంగదీసిన పరిస్థితులపై ప్రజెంటేషన్‌లో వివరించినట్లు సభ నిర్వాహకులు తెలిపారు.రాయల చంద్రశేఖర్ సహచరి రాయల విమల మాట్లాడుతూ తనపై, తన భర్తపై వివిధ రకాలుగా నేరస్తులుగా ముద్ర వేసే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. తమ కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులను, చంద్రశేఖర్ చివరి రోజుల్లో చోటుచేసుకున్న పరిణామాలను సమాజం ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

**"కమ్యూనిస్టులంతా ఒక్కటై ఆలోచించాలి"**

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ మృతి విచారించదగినదని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి చెందిన వారంతా విభేదాలను పక్కనపెట్టి ఒకటై ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. రానున్న కాలమంతా కమ్యూనిస్టులు దేనని పిడిఎస్ఈ నుండి వచ్చిన ఎందరో పెద్దపెద్ద పదవులకు ఉద్యోగాలకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు




**"మృతి చెందిన నాటి నుంచి అపోహలు"**

సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ మరణించిన నాటి నుంచి అనేక రకాల అపోహలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. సభలో విడుదల చేసిన ఆడియో ద్వారా ఈ వ్యవహారానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టమయ్యాయని పేర్కొన్నారు. వాస్తవాలను నిర్ధారించేందుకు సమగ్ర పరిశీలన జరగాలని అన్నారు.

**"పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి"**

ఏకేఎంఎస్ జాతీయ నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ రాయల విమల రచించిన పుస్తకం మాస్‌లైన్ పార్టీతో పాటు విప్లవ పార్టీలన్నింటినీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రశ్నిస్తోందన్నారు. ఉద్యమంలో పనిచేసిన వ్యక్తుల జీవితాలు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న సమస్యలపై రాజకీయ సంస్థలు బాధ్యతగా సమీక్షించుకోవాలని సూచించారు.మధు మాట్లాడుతూ చంద్రశేఖర్ మృతి తర్వాత కూడా ఆయన కుటుంబంపై దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. మాస్‌లైన్ పార్టీ తన వైఖరిపై సమీక్షించుకోవాలని, తమకు ఎలాంటి తప్పు లేకపోతే ఈ సభకు హాజరుకాకపోవడానికి కారణమేంటో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.

**"ఆత్మహత్యా? హత్యా? వాస్తవాలు వెలుగులోకి రావాలి"**

సభలో కొంతమంది వక్తలు రాయల చంద్రశేఖర్ మృతిని "ఆత్మహత్యగా కాకుండా హత్యగా అనుమానించాల్సిన పరిస్థితులు ఉన్నాయి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి తుది నిర్ధారణ రావాలంటే స్వతంత్ర, సమగ్ర విచారణ అవసరమని వారు పేర్కొన్నారు.చంద్రశేఖర్‌ను బలహీనమైన పరిస్థితుల్లోకి నెట్టివేసిన కారణాలు, ఆయన ఎదుర్కొన్న మానసిక ఒత్తిళ్లు, పార్టీ అంతర్గత పరిణామాలు, కుటుంబంపై వచ్చిన ఆరోపణలు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని సభలో పలువురు డిమాండ్ చేశారు.

**విప్లవోద్యమంలో చంద్రశేఖర్ పాత్రపై స్మరణ**

రాయల చంద్రశేఖర్ జీవితాన్ని స్మరించుకుంటూ పలువురు వక్తలు ఆయన వివిధ ప్రాంతాల్లో పనిచేసిన విధానాన్ని, ఉద్యమానికి అంకితమైన జీవితాన్ని గుర్తుచేశారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ఉద్యమానికే ప్రాధాన్యతనిచ్చిన ఆయనలాంటి కార్యకర్తల జీవితాలను చరిత్రలో నమోదు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.పుస్తకావిష్కరణ సభ కేవలం ఒక పుస్తకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంగా కాకుండా, రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన ఉద్యమ ప్రస్థానం, కుటుంబం ఎదుర్కొన్న పరిణామాలు, మృతి చుట్టూ నెలకొన్న అనుమానాలపై బహిరంగ చర్చకు వేదికగా మారింది.

**నిజాలు వెలుగులోకి రావాలన్న డిమాండ్**

చంద్రశేఖర్ మృతిపై ఎవరి ఆరోపణలు నిజమో, ఎవరి వాదనల్లో వాస్తవం ఉందో తేల్చాల్సింది సమగ్ర విచారణ ద్వారానేనని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలకు అతీతంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని, విప్లవోద్యమంలోని సంస్థలు తమ వైఖరిని పునఃసమీక్షించుకోవాలని నాయకులు కోరారు.రాయల చంద్రశేఖర్ జీవితం, మృతి చుట్టూ కొనసాగుతున్న చర్చకు ఈ పుస్తకావిష్కరణ సభ మరోసారి తెరతీసింది. ఆయన మృతి వెనుక అసలు వాస్తవాలు ఏమిటన్నది సమగ్రంగా వెలుగులోకి రావాలంటే నిష్పాక్షిక విచారణే కీలకమనే అభిప్రాయం సభలో బలంగా వినిపించింది. ఈ కార్యక్రమంలో ఎస్పాల్ సృజన అజయ్ మనోజ్ బృందం అనేక విప్లవ గేయాల ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసించిన వారు సిపిఐ పార్టీకి చెందిన భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం కు చెందిన బొంతు రాంబాబు ఐఎఫ్టియు జాతి నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు మహిళా సంఘం నాయకురాలు పోటు కళావతి. పి ఓ డబ్ల్యు నాయకురాలు ఝాన్సీ. గౌరీ.పశ్య పద్మ, పీవీ శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్. కే వై రామచంద్రరావు, న్యూ డెమోక్రసీ నాయకులు గౌని ఐలయ్య, బండారు ఐలయ్య, ప్రముఖ కవి జీవన్ సార్, తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి రాయల చంద్రశేఖర్ అభిమానులు భక్త రామదాసు కళాక్షేత్రం లో పెద్ద ఎత్తున చేరుకోగా ఆయనకు ఘనమైన నివాళు లర్పించారు.

# బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 16 న్యూస్** బోనాల పండుగ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారి ఆహ్వానం మేరకు భగత్ సింగ్ నగర్, శంకర్ నగర్‌లో నిర్వహించిన బోనాల వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని మహేందర్ యాదవ్, శంకర్ యాదవ్, శివప్రసాద్, ఇమ్రాన్ అలీ, సంతోష్ కుమార్, జంగారెడ్డి, జనార్ధన్ గౌడ్, షఫీ భాయ్, నహీం భాయ్, యూనిస్, ఆసిఫ్, గంజి రాజు, రమేష్, రాజశేఖర్, మహిళా నాయకురాళ్లు అరుణ, సుశీల, శోభా, యువ నాయకులు భార్గవ్ గౌడ్, సన్నీ గౌడ్, లుక్మన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతిహిల్స్ డివిజన్--58లో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 16 న్యూస్,** ప్రశాంతిహిల్స్ డివిజన్--58లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర యూత్ సెక్రటరీ చరణ్ సామిడి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవత్ స్వామినాయక్, టిట్ల కృష్ణ, బాలాపూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, రాజ సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్, లక్ష్మాచారి, దేరింగుల వంశీ, మట్ట సత్యనారాయణ, సార్ల రవి, కేతావత్ చిన్న, మూడవత్ లోకేష్, చెర్రీ తదితరులు పాల్గొన్నారు.ఫలహారం బండి ఊరేగింపు సందర్భంగా బస్తీలో పండుగ వాతావరణం నెలకొంది. యువత, మహిళలు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని ఊరేగింపును విజయవంతం చేశారు. శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు

# అంగడి బజార్ ఆవరణలో స్వచ్ఛ భారత్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 16 :** ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల కూరగాయల మార్కెట్ అంగడి బజార్ ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాలయ మార్కెట్ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెట్ల కొమ్మలు, చెత్త చెదారాన్ని తొలగించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సడాక్ వినోద్ మాట్లాడుతూ ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కూరగాలయ మార్కెట్లో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో ఈ స్వచ్ఛకార్యక్రమాన్ని గత 67 వారాలుగా నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న ఆర్మూర్ అంగడి బజార్ ఆవరణలో స్వచ్ఛకార్యక్రమం నిర్వహించడం మా అదృష్టమన్నారు. ఇటువంటి స్వచ్ఛకార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాలయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంగాని స్వామి, సామాజిక సేవకుడు తులసి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, వేద జీడి రాజ్ కుమార్, గణేష్, రాహుల్ రాజ్, రిపోర్టర్ బొడ్డు రమేష్, బాలు యాదగిరి, రాజయ్య, కృషివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం

**- చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని సూచన.**

**- మణుగూరు మండల అధ్యక్షుడిగా సయ్యద్ రమీజ్ రాజా బాధ్యతలు.**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 16(మీడియా టుడే):** హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యక్రమానికి కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్, Xహాూ స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనపరెడ్డి గోపికృష్ణ, అడిషనల్ జిల్లా వైద్య అధికారి ప్రతాప్, జీూజ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, నేషనల్ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యనమల రుక్మిణి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాల్వ సుధాకర్ రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ రామదాసు నాయక్, జిల్లా కన్వీనర్ మాతంగి రాధ, జిల్లా ఇన్‌చార్జ్ గడ్డం సామ్యూల్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు సంగు రాజేష్, మణుగూరు మండల అధ్యక్షుడు సయ్యద్ రమీద్ రాజా, అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు ఎస్.కె. అబ్బాస్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# పట్వారి తులసికి అవార్డు అందజేత



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 16 :** ఇటీవలే 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా హైదరాబాదులోని పాన్ ఇండియా జాతీయ సంస్థ ఆధ్వర్యంలో దేశభక్తితో విద్యార్థులకు సేవలు అందిస్తున్న ఆర్మూర్ పట్టణ సామాజిక సేవకులు జాతీయ అవార్డు గ్రహీత పట్వారి తులసి కుమార్ కి సైడ్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకున్న సందర్భంగా వారి మాతృమూర్తి పట్వారి బాల సరస్వతి, అన్నయ్య పట్వారి గోపికృష్ణ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పట్వారి చూసి చిన్న వయసు ఉండి తనవంతు సామాజిక సేవలు ఆర్మూర్ పట్టణానికి అందిస్తున్న సందర్భంగా ఈ అవార్డు రావడం అందరికీ ఆనందంగా గర్వంగా ఉందని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 16: రామన్నపేటప్రతినిధి** రాన్నపేట మండలం జనం పెల్లి గ్రామానికి చెందిన సింగం మల్లేష్ కుమారుని వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు,పోషబోయిన మల్లేశం,మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య,జిల్లా నాయకులు బద్దుల రమేష్,ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ, నాయకులు మిర్యాల మల్లేశం,సింగం రోశయ్య, ఆవుల శ్రీధర్,చొప్పరి ఎల్లయ్య,మందడి నర్సిరెడ్డి,ఈతాకుల రాజు, ఎర్రబోయిన గోపాల్ తదితరులు పాల్గన్నారు.

# బత్తిని నరేష్ ని సిపిఐ మండల సమితి బహిష్కరించింది

**మీడియా టుడే, ఆగస్టు16/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లె పహాడ్ గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ ఉపసర్పంచ్ బత్తిని నరేష్ ను ఆత్మకూరు (ఎం)సిపిఐ మండల సమితి సస్పెండ్ చేసింది. భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేక కార్య కలాపాలను నిర్వహిస్తున్న నరేష్ ను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమని హరిశ్చంద్ర తెలిపారు. పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన నేపథ్యంలో, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రకటించింది.ఇకపై బత్తిని నరేష్‌కు పార్టీతో ఎటువంటి అధికారిక సంబంధం ఉండదని, పార్టీ పేరు, హోదా పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండీ నయీమ్, పల్లె పహాడ్ గ్రామ శాఖ కార్యదర్శి కాలే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం ప్రాజెక్ట్ పూర్తికి గడువు ప్రకటించాలి

**దశాబ్దం గడిచిన పురోగతి లేదు -సాగునీటిపై ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతనలేదు**

**రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి -పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సీపీఎం చలో హైదరాబాద్**

**ఆగస్టు 29, 30 భువనగిరి నుండి పాదయాత్ర -హైదరాబాద్ కు పాదయాత్ర**

**ఆగస్టు 31న ఇందిరా పార్క్ ముందు మహా ధర్నా**


**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి యండి జహంగీర్**



**మీడియా టుడే, ఆగస్టు16/ఆలేరు ఆర్సీ:**

డిండి ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ద్వారా శివన్నగూడెం ప్రాజెక్టు లోకి నీరు తెచ్చి కరువు పీడిత ప్రాంతమైన మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగు నీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం సీపీఎం నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి రాచకొండ లిఫ్టి ఇరిగేషన్ ద్వారా నారాయణపూరం, చౌటుప్పల్ మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించాలని కోరుతూ శివన్నగూడెం ప్రాజెక్టును చేయడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మునుగోడు అంతానికి సాగు, తాగునీరు కోసం 2015లో గత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని తెలిపారు. 11 సంవత్సరాలు గడిచిన నేటికి ప్రాజెక్టు పూర్తి కాలేదని పనులు నత్తనడక నడుస్తున్నాయని విమర్శించారు. ఎలాంటి నీటి ఆధారం లేని ఈ ప్రాంతానికి శివన్నగూడెం ప్రాజెక్ట్ ఎంతో కీలమైనది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ నుండి లిఫ్ట్ ద్వారా రాచకొండ ప్రాంతానికి నీరు తీసుకరావడం ద్వారా మాత్రమే నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని గ్రామాలకు నీరందుతుందని తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను మరియు కాలువలను, నల్లగొండ జిల్లాలో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్టును తక్షణం పూర్తి చేయాలని, నిధులు విడుదల చేయాలని కోరుతూ ఈనెల 29, 30 భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాదు ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర నిర్వహించి 31వ తేదీన వేలాది మందితో మహాధర్న నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి, బూరుగు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్యా, జిల్లా కమిటీ సభ్యులు యండి పాషా, మండల నాయకులు రాచకొండ కృష్ణ, కొమ్ము మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల మధ్య ఘనంగా ఆలేర్ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మీడియా టుడే, ఆగస్టు16/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజా మాజీ శాసన సభ్యురాలు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం యాదగిరిగుట్టలో నియోజకవర్గ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, జివిలకపల్లి సత్యనారాయణ, శనిగరం హరీష్, గంగాధరి సత్తయ్య, గంగాధరి సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపహాడ్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**మీడియా టుడే, ఆగస్టు16/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామం సిపిఐ పార్టీకి చెందిన గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ బత్తిని నరేష్,వార్డు సభ్యులు కనుగంటి బాలరాజ్,ఇందూరి శైలజ ఉమేష్ లు పల్లెపహాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ హృదయపూర్వక స్వాగతం మరియు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ పల్లెపహాడ్ గ్రామ శాఖ.

# బ్రిలియంట్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మీడియా టుడే, ఆగస్టు16/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్,స్కూల్ ఛైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజ్ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుని చదువులోనూ, క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,యాదగిరి,రజిత, వైష్ణవి, విజయ, మెహరాజ్, అశ్విని, లావణ్య, మౌనిక, గౌతమి, భవాని, అఖిల, అనుష, ఉమ, సింధూజ, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ . శతాబ్ది యువసమ్మేళనం




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 16**

ఆదివారం రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. యువ సమ్మేళన సమితి అధ్యక్షులు రేగుల కార్తీక్ మాట్లాడుతూ దేశం మనకేమిచ్చింది అని కాకుండా దేశానికి మనమే వచ్చినామని ఆలోచించి దేశభక్తి, ధర్మ మార్గంలో నడవాలని యువతే భవిష్యత్ తరానికి పట్టుకొమ్మలని అందరిని కలుపుకొని దేశం కోసం హిందూ ఐక్యత తో ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వక్తగా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం ఉద్యమంలో అందరూ దేశం కోసం ప్రతిక్షణం ఆలోచిస్తూ తపనపడేవారని, పోరాటం, అందరి సమైక్య ఆలోచన, జీవితాలను సమర్పిస్తేనే మనకిప్పుడు స్వతంత్రం వచ్చిందని అందుకే వారిని 80 సంవత్సరాల నుంచి గుర్తు పెట్టుకుంటున్నామని మనం కూడా మన దేశం కోసం, సమాజం కోసం మంచిపని ధర్మ మార్గంలో చేస్తే చిరకాలం గుర్తుంటుంది అన్నారు దానితో మన బాధ్యత, గౌరవం, విలువలు అనేవి సమాజానికి ఒక దారి చూపిస్తాయని అన్నారు ఆర్ఎస్ఎస్ ని ప్రారంభించిన కేశవరావు బలిరాం పంత్ హెడ్గే డాక్టరేట్ చేశారని, వారి తర్వాత వచ్చిన మాధవరావు సదాశివరావు అసిస్టెంట్ ప్రొఫెసర్ అని అన్నారు. ఆర్ఎస్ఎస్ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నది అని మరియు డాక్టర్ జి రెండుసార్లు జైలుకు వెళ్లారని స్వాతంత్రం తరువాత దేశాన్ని మరియు హిందుత్వాన్ని ఐక్యం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ ని ప్రారంభించి శతవసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమతమ గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శాఖ నడిపించాలని అన్నారు. ఇప్పటి సమాజంలో యువత 60 శాతం పైగా ఉందని అలాంటి వారు ఎంత మంచి పని చేసిన ముందు తరాలకు గుర్తుంటుందని, సమాజంలో జరిగే తప్పులని నిలదీస్తూ ప్రశ్నించాలని మరియు మంచి పని విషయంలో ఉద్యమించాలని అన్నారు. యువత మత్తు, మాదక ద్రవ్యాలు, మొబైల్ గేమ్స్, ఇంస్టాగ్రామ్ వంటి వాటికి బానిసత్వం కాకుండా వాటిని వదిలేసి సమాజం, వ్యక్తిత్వం, గౌరవం , శారీరక శ్రమ, దేశభక్తి, దైవభక్తి కోసం బ్రతకాలని, జీవిత లక్ష్యాలను చేరుకునే క్రమంలో కుటుంబ గౌరవ విలువలను బాధ్యతగా నిర్వహిస్తూ సమాజంలో పౌర విధులను కూడా ఆచరించాలి అని అన్నారు. ప్రపంచ దేశాల అన్నింటికంటే మన భారతదేశంలో యువశక్తి ఎక్కువగా ఉంది మనం ఏ ఆలోచన చేసిన ఆ యొక్క ప్రభావం దేశం, ప్రపంచం మీద పడుతుంది అందుకే మనం ఐక్యతతో ఉండి సమాజ హితం కోసం ధర్మ మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని అంజన్న, ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్ , సహ కార్యవాహ కాసుపాక కిషన్, బౌద్ధిక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ, శారీరక ప్రముఖ్ కాంకటి శ్రీకాంత్, ప్రచార ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి, వి హెచ్ పి.మండల అధ్యక్షులు ఏగుర్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఎం రాజు వార్డ్ మెంబర్స్ ర్యాకం సుమన్, ఎర్రోజు రవితేజ, బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, అరుణ్, వినోద్ సంతోష్, అనిల్, నిఖిల్, చరణ్, రంజిత్ మరియు 100 మంది యువత, స్వయం సేవకులు పాల్గొన్నారు

# రాజ్‌భవన్ లో "ఎట్ హోమ్" హాజరైన గుంజపడుగు సర్పంచ్ సంధ్య బానేష్.

**మంథని, ఆగస్టు 16 (మీడియా టుడే):**




స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నిర్వహించిన 'ఎట్ హోమ్' తేనీటి విందు కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ హాజరయ్యారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లభించడం తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని సంధ్య బానేష్ తెలిపారు. సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి మరింత బాధ్యతతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. గుంజపడుగులో మౌలిక వసతులు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. 'ఎట్ హోమ్' కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కల్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, అధికారులకు, సహకరించిన వారికి సంధ్య బానేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# రుద్రాంష్ వఫెల్స్ కేక్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

**మహేశ్వరం నియోజకవర్గంలో నూతన వ్యాపారానికి శ్రీకారం**



బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 16 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధి బడంగ్‌పేట్ డివిజన్ సాయి నగర్ కాలనీలో రుద్రాంష్ వఫెల్స్ కేక్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు హాజరై ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ పర్యటనతో తెలంగాణ విద్యకు కొత్త దిశ

**అంతర్జాతీయ అనుభవాన్ని రాష్ట్ర విద్యా ప్రగతికి ఉపయోగించనున్న ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్**

**గరిడేపల్లి మీడియా టుడేఆగస్టు 16:**



విద్యా రంగంలో నూతన ఆలోచనలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,నాణ్యమైన బోధనా విధానాలను అందిపుచ్చుకోవడ మే లక్ష్యంగా తెలంగాణ ప్రభు త్వం చేపట్టిన అంతర్జాతీయ ఎక్స్పోజర్ పర్యటనకు ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. జపాన్‌లో విద్యా విధానం,సాంకేతిక అభివృద్ధి,క్రమశిక్షణ,సామాజిక బాధ్యత వంటి అంశాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేసి,ఆ అనుభవాన్ని తెలంగాణ విద్యా వ్యవస్థ అభివృద్ధికి వినియోగించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం.

**జపాన్ వైపు తెలంగాణ దృష్టి**

ప్రపంచంలో సాంకేతిక ప్రగతి, క్రమశిక్షణ,నైపుణ్యాభివృద్ధి, నాణ్యమైన మానవ వనరుల తయారీలో జపాన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. అక్కడి విద్యా విధానంలో చిన్ననాటి నుంచే నైతిక విలువలు,బాధ్యత, స్వయం ఆధారితత్వం,ప్రాక్టికల్ నాలెడ్జ్,సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తారు. ఈ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా తెలంగాణ విద్యా రంగానికి ఉపయోగపడే విధానాలను గుర్తించేందుకు ఈ పర్యటన దోహదపడనుంది.

**సందర్శన కాదు.. అధ్యయన యాత్ర**

చారుగండ్ల రాజశేఖర్ చేపట్టనున్న ఈ అంతర్జాతీయ పర్యటన కేవలం విదేశీ పర్యటనకే పరిమితం కాకుండా, ఒక అధ్యయన ప్రక్రియగా కొనసాగనుంది. జపాన్‌లోని విద్యాసంస్థల పనితీరు,బోధనా పద్ధతులు,విద్యార్థుల్లో సృజనా త్మకతను పెంపొందించే విధానాలు,ఆధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాలను ఆయన నిశితంగా పరిశీలించనున్నారు. అలాగే విద్యాసంస్థలు--పరిశ్రమల మధ్య ఉన్న సమన్వయం, నైపుణ్యాభివృద్ధికి అందిస్తున్న ప్రాధాన్యం,విద్యను సామాజిక అభివృద్ధితో అనుసంధానిస్తున్న విధానాలను అధ్యయనం చేయనున్నారు.


**తెలంగాణకు ఉపయోగపడే అంతర్జాతీయ అనుభవం**

జపాన్ నుంచి పొందే అంతర్జాతీయ అనుభవం తెలంగాణ విద్యా వ్యవస్థకు ఎంతో ఉపయోగపడే అవకాశం ఉంది. అక్కడి ఉత్తమ విధానాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా పరిశీలించి,ప్రభుత్వ పాఠశాలలు,విద్యాసంస్థల్లో నాణ్యమైన బోధనకు ఉపయోగపడే అంశాలను గుర్తించవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత,క్రమశిక్షణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే విధానాలపై అవగాహన కలగడం ఈ పర్యటనలో మరో ముఖ్యమైన అంశంగా నిలవనుంది.

**ఒకరి అనుభవం.. ఎంతో మందికి మార్గదర్శకం**

చారుగండ్ల రాజశేఖర్ జపాన్ పర్యటన ద్వారా సముపార్జించే జ్ఞానం భవిష్యత్తులో ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యా రంగానికి ఉపయోగపడేలా మార్గదర్శకంగా నిలవాలని ఆశిస్తున్నారు. ఒక ఉపాధ్యాయుడు పొందిన అంతర్జాతీయ అనుభవం అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేయగలదనే ఉద్దేశంతో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. "జ్ఞానాన్ని సంపాదించడం మాత్రమే కాదు..దాన్ని సమాజ ప్రగతికి ఉపయోగించడం అసలైన లక్ష్యం"అనే ఆలోచనతో ఈ పర్యటన సాగనుంది. విద్యా ప్రగతికి మైలురాయిగాతెలంగాణ ప్రభుత్వం దూరదృష్టితో చేపట్టిన అంతర్జాతీయ ఎక్స్పోజర్ పర్యటనలు రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఆలోచనలకు బాటలు వేయనున్నాయి. జపాన్‌లోని ఉత్తమ విద్యా విధానాలు,సాంకేతికత, క్రమశిక్షణ,నైపుణ్యాభివృద్ధి నమూనాలను అధ్యయనం చేసి తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించగలిగితే విద్యా రంగంలో మరింత నాణ్యమైన మార్పులు తీసుకురావచ్చు. ఈ నేపథ్యంలో జపాన్ అంతర్జాతీయ ఎక్స్పోజర్ పర్యటనకు చారుగండ్ల రాజశేఖర్ ఎంపిక కావడం అభినందనీయం. ఆయన పర్యటన విజయవంతమై,అక్కడి నుంచి పొందే విజ్ఞానం తెలంగాణ విద్యా ప్రగతికి,సామాజిక వికాసానికి ఉపయోగపడాలని యుటిఎఫ్, పిఆర్టియు,ఎస్టియు నాయకులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, పర్యటన దిగ్విజయం కావాలని కోరారు.

# మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ఉమ్మడి వరంగల్ జిల్లామీడియాటుడే ఆగస్టు 16:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ములుగు పర్యటన నేపథ్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శ్రీ మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.లి ఈ సందర్భంగా అమ్మవార్ల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఆలయ పూజారుల ఆశీర్వాదాలు స్వీకరించారు.

# మానవత్వం చాటుకున్న ధర్మారం జాబితాపూర్ యువకులు

### మృతుడి కుటుంబానికి రూ.43 వేల ఆర్థిక సాయం



**జగిత్యాల జిల్లా మీడియా టుడే- ఆగస్టు16,**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన దీకొండ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని గుర్తించిన ధర్మరాం, జాబితాపూర్ గ్రామ యువకులు మానవత్వంతో ముందుకొచ్చారు.తమవంతు సహాయంగా విరాళాలు సేకరించి మొత్తం రూ.43,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని మృతుడు శ్రీనివాస్ భార్యకు గ్రామ సర్పంచ్ పరమాల సుమలత మల్లేష్, ఉప సర్పంచ్ దీకొండ ప్రేమ్‌నాథ్, గ్రామ యువకులు కలిసి అందజేశారు.ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ధర్మారం జాబితా పూర్ గ్రామ యువకులను పలువురు అభినందించారు. యువతలో సేవాభావం, మానవత్వం వెల్లివిరియడం ఆదర్శనీయమని పేర్కొన్నారు.వారి వెంట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క సతీష్, గంగాధరి గంగా నరసయ్య, నీలం గంగారం, ధనేశ్వరరావు,నలువాల గంగారాం, ఈదుల లింగయ్య, రామంచల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వేడుకల్లో పాల్గొన్న శెట్టి



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రముఖ వ్యాపారవేత్త సుంకరి శ్రీనివాసరావు-స్వరూపరాణి దంపతుల కుమారుడు సాయి కిరణ్ భూమిక ల వివాహ వేడుక ఖమ్మం నందు గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్ నందు జరిగింది.అదేవిధంగా ముత్యాల గోవర్దన్ స్వప్న ప్రియుల కూతురు అపూర్వ నూతన వస్త్రాలంకరణ వేడుక మారెమ్మ గుడి ఏ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగింది..ఈ శుభ కార్యక్రమాలకు హాజరయ్యి చిరంజీవులను ఆశీర్వదించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ తదితరులు.

# ఆలూర్ గ్రామంలో పర్యటించిన ఈరవత్రి రాజశేఖర్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 16 :**

ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండల కేంద్రంలో టీ కొట్టు ముచ్చట్లు కార్యక్రమంలో భాగంగా ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ఆలూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానికులను పలకరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై చర్చించారు. ఆలూరు గ్రామం అంటే తనకు ఎంతో అభిమానమని చెప్పుకొచ్చారు. అలాగే స్థానిక చెరువును సందర్శించారు. చెరువును పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులను కోరారు. అనంతరం గ్రామంలో పలువురిని పలకరించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యోగక్షేమాల గురించి ఆరా తీశారు. ఆయన వెంట ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, కెవి రమణ, రజనీష్ కిరాడ్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి భూమి పూజ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 16 :**

మాక్లుర్ మండలం మదన్ పల్లి గ్రామంలో ఆదివారం నూతన గ్రామ పంచాయతీ భవననికి భూమి పూజ చేయడం జరిగింది. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ప్రతి ఒక్క విషయంలో సహాయ సహకారాలు అందించాలని అందరూ కలిసికట్టుగా ఉంటే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాస లావణ్య, ఉప సర్పంచ్ రాస మహేష్, పి.ఏ.ఎస్.సి.సి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, వి.డి.సి అధ్యక్షులు, పెంటయ్య, వార్డు మెంబర్లు మహిబుబ్, లింగన్న,సురెష్, పోతన్న, అశోక్, లక్ష్మి, నిర్మల, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదు నగరం భిన్న సంస్కృతుల సమ్మేళనం

### తెలంగాణ రాష్ట్రంలో కళలను ప్రోత్సహిస్తున్నాం - సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు.









**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 16:**

హైదరాబాద్ జిందాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు రవీంద్రభారతి మెయిన్ హాల్లో కల్చరల్ ఫెస్టివల్ 2026 వైభవంగా జరిగింది. 16 రకాల కళా రూపాలను సుమారు 170 మంది కళాకారులు ప్రదర్శించారు.ఈ కల్చరల్ ఫెస్టివల్ కు ముఖ్య అతిథిగా హాజరైన సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు గౌరవనీయులు జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో కళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నారు. ప్రజలలో చైతన్యాన్ని కల్పించేలా కళారూపాలను ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఒక కార్యక్రమాన్ని ప్రారంబి ,స్తామని అందులో హైదరాబాద్ జిందాబాద్ లాంటి సంస్థలను కూడా భాగస్వాములను చేస్తామని అన్నారు. హైదరాబాద్ జిందాబాద్ లాంటి పౌర సంస్థలు మెడికల్ ఉచిత మెడికల్ క్యాంపులు, పర్యావరణ పరిరక్షణ మొదలగు అంశాలపై కృషి చేస్తూ ప్రజలకు తమ వంతు సహకారాన్ని, సేవలను అందిస్తున్నందుకు అభినందిం చారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కళాభివృద్ధికి చేస్తున్న కృషిని సోదాహరణంగా వివరించారు.ఈ కల్చరల్ ఫెస్టివల్ లో "ది ట్రైల్ ఆఫ్ భగత్ సింగ్" డ్రామా మరియు ప్రగతి నగర్ విద్యార్థులు ప్రదర్శించిన "సే నోటు డ్రగ్స్" "ఆర్గాన్ డొనేషన్ లపై స్కిట్" లు సందేశాత్మకంగా, ఆలోచింపజేసేలా ఉన్నాయి. ఓం డాన్స్ అకాడమీ, అంబేద్కర్ కాలేజీ కళాబృందాలు వేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకర్షించాయి. కురుగంటి కళాక్షేత్రం సాంప్రదాయ భరతనాట్యం ప్రఖ్యాత కళాకారులు గురు స్వామి పేరడీ, రవుఫుద్దీన్ స్టాండప్ కామెడీ, శివ ప్రసాద్ మిమిక్రీ, రామడుగు వసంత్ మైమ్ షో, మౌనిక పపెట్ షో ప్రేక్షకుల మన్ననలు పొందాయి. తానల్ మలయాళీ సేవాసమితి కేరళ సాంప్రదాయ తిరువతిర నృత్యం ప్రేక్షకులను ఆకర్షించింది.ఈ సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో సుమారు 100 హైస్కూల్స్ లలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్, పాటల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ , పర్యావరణవేత్త డాక్టర్ జయ సూర్య, హ్యాపీ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రముఖ టీవీ నటులు మలక్పేట శైలజ గారు హాజరై బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిందాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసరావు, కె.వీరయ్య ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, మోహన్ నాయుడు , సంగీత, శ్రీవల్లి, మాధవి సుకుమార్, రాజమౌళి, నాగేష్, శంకర్ లు కార్యక్రమ నిర్వహణకు నాయకత్వం వహించారు.

# ములుగు కొత్త కలెక్టరేట్ సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పీసీసీ అధ్యక్షుడిగా సమ్మక్క సారక్క ఆశీర్వాదంతో ములుగు నుంచే పాదయాత్ర మొదలు పెట్టాం**

**రాష్ట్ర నలుమూలలా ప్రతీ గూడేనికి, పల్లెకు వెళ్లి సమస్యలు తెలుసుకుని భరోసా ఇచ్చాం**

**ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది**

**అక్కగా సీతక్క మీ సమస్యల్ని పరిష్కరిస్తోంది**

**మేడారం సమ్మక్క సారక్క ప్రాంగణాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశాం .**

**ఆడబిడ్డలు, పేదలు, నిరుద్యోగుల విషయంలో ఈ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది**

**మల్లూరు నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా**

**జంపన్న వాగును నూటికి నూరుశాతం అభివృద్ధి చేస్తాం**

**ఆదివాసీ బిడ్డలు కష్టానికి మారుపేరు**

**ఆ కష్టాలు తీరాలంటే ఈ ప్రాంతానికి సాగునీరు రావాలి**

**సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక సమీక్ష చేసి అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం**

**ఆదివాసీ బిడ్డలకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం**

**నర్సరీ నుంచి 12 వ తరగతి వరకు విద్యపై దృష్టి సారించండి**

**12 వ తరగతి తరువాత నైపుణ్య విద్యపై దృష్టి సారించండి**

**నైపుణ్యం ఉంటే జపాన్, జర్మనీ లాంటి దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి**

**మా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను సారెగా పెట్టాం**

**ఈ ఏడాది చిలకపచ్చ రంగు చీరలని అందించబోతున్నాం**

**రక్తం పంచుకుని పుట్టకపోయినా సీతక్కను ఆడబిడ్డగా గౌరవిస్తున్నా**

**ఇంకోవైపు ఒకడు రక్తం పంచుకు పుట్టిన సోదరిని ఆస్తి కోసం ఇంటి నుంచి పంపించారు**

**కొడుకుకు బుద్ధి చెప్పాల్సిన తండ్రి ఫామ్ హౌస్ లో పడుకున్నాడు**

**వీళ్లు తెలంగాణ ఆడబిడ్డలకు మేలు చేస్తారా?**

**ఇంకొకరు అఘోరా రావు అఘోరా పూజలు చేస్తున్నాడు**

**ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకున్నాడు**

**కానీ దేవుడు మనవైపు ఉన్నాడు.. వర్షాలు కురిపించాడు**

**మీరు అండగా ఉండండి.. మన రాష్ట్రాన్ని మనమే బాగు చేసుకుందాం.. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం**



**ములుగు జిల్లా ఆగస్టు16(మీడియా టుడే)**

ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ములుగు జిల్లా కలెక్టరేట్ సముదాయ ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.ములుగు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం తెలిపారు. మేడారం సమ్మక్క--సారలమ్మ దేవాలయాన్ని రామప్ప, వేయి స్తంభాల గుడి తరహాలో అద్భుతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి త్వరలో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు.భక్తుల సౌకర్యాలు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగుపై చెక్‌డ్యామ్‌లు, స్నాన ఘట్టాల నిర్మాణం చేపట్టి జంపన్న వాగును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతమహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వంపెద్దపీట వేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మక్క--సారలమ్మ బిడ్డలకు 'సారె' పేరిట నాణ్యమైన చీరలను అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌లో అక్కాచెల్లెమ్మలకు చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించార.యువతకు విద్య, ఉపాధి అవకాశాలు ములుగు జిల్లా యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని సీఎం తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషల్లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తామని చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఇంగ్లీష్ బోధన అందించడంతో పాటు, అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాల ద్వారా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా యువతను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వివరించారు.సమ్మక్క--సారలమ్మల ఆశీస్సులతోనే ములుగు నుంచి తమ పాదయాత్ర ప్రారంభమైందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ములుగు జిల్లాను ఏర్పాటు చేశామని తెలిపారు.ములుగు జిల్లా కలెక్టరేట్ సముదాయం అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతాయని చెప్పారు. త్వరలోనే ఎస్పీ కార్యాలయం, కోర్టు భవనాల నిర్మాణాలను కూడా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజన ప్రాంతాల పురోగతి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ములుగు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, అవసరమైన నిధులు కేటాయించి పనులను వేగవంతం చేస్తోందని పేర్కొన్నారు. ఆదివారం ములుగు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరైన సందర్భంగా మంత్రి సీతక్క వారికి ఘన స్వాగతం పలికారు.ములుగు నియోజకవర్గానికి ప్రత్యేక నిధులుములుగు నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా గృహ నిర్మాణానికి సంబంధించి ములుగు నియోజకవర్గానికి 5,000 ఇళ్లను కేటాయించడం ప్రభుత్వానికి ఈ ప్రాంత అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.సాగునీటి రంగంలో రూ.200 కోట్లతో పోట్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, రామప్ప--లక్నవరం అనుసంధాన పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ పనులు పూర్తయితే రైతులకు సాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు వ్యవసాయ రంగానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.విద్య, వైద్యం, పర్యాటక రంగాలకు ప్రాధాన్యతసమ్మక్క--సారలమ్మ సన్నిధి అభివృద్ధితో పాటు జిల్లాలో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క తెలిపారు. నర్సింగ్ కళాశాలల ఏర్పాటు, వైద్య విద్యా సదుపాయాల విస్తరణకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.ములుగు ప్రాంత ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచేలా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దుగత పాలకులు ఎన్నికల సమయంలో శంకుస్థాపనలు చేయడం, ఆ తర్వాత నిధులు కేటాయించకుండా పనులను నిలిపివేయడం జరిగిందని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను విడుదల చేసి, నిలిచిపోయిన పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని, ప్రజలు వాస్తవాలను గమనించాలని మంత్రి సీతక్క కోరారు.ములుగు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు బలరాం నాయక్, వేం రెడ్డి నరేందర్ రెడ్డి, విప్ డా రాం చంద్ర నాయక్, ఎమ్మెల్యే. మందుల సామేలు జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే సహదేవరావు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయికల్ మండల బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గ ఎంపిక

### గొడ్డండ్ల రాజగోపాల్ గౌడ్‌కు అధ్యక్ష బాధ్యతలు

**రాయికల్ మీడియా టుడే -ఆగస్టు 16**

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బోగ శ్రీమతి శ్రావణి ఆదేశాల మేరకు రాయికల్ మండల బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గాన్ని నియమించారు.నూతన కార్యవర్గంలో గొడ్డండ్ల రాజగోపాల్ గౌడ్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా, ఆడెపు సురేష్ ప్రధాన కార్యదర్శిగా, బిదిరాజ్ వినోద్, ఎనగందుల రాకేష్ ఉపాధ్యక్షులుగా, అరపెల్లి శంకర్ సహాయ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ఓబీసీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి నాయక్, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్, మండల ఉపాధ్యక్షుడు సంకోజి మహేష్, బీజేపీ సీనియర్ నాయకులు జితేందర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో పురుగుమందు తాగి రైతు మృతి

## ఆర్థిక ఇబ్బందులు ప్రాణాలు తీశాయి

**మర్కూక్ ఆగస్టు 16మీడియా టూ డే**



అప్పుల బాధతో మనస్తాపం చెంది రైతు పురుగుమందు సేవించి మృతి చెందిన ఘటన మార్కూక్ మండల పరిధిలో ని పాములపర్తి లో చోటు చేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మ పోచయ్య(20) తండ్రి శ్రీశైలం కుమార్తెల వివాహాల కోసం రూ.6 లక్షల అప్పు చేశారు. భార్య లక్ష్మి అనారోగ్యంతో వైద్య ఖర్చులు పెరగడంతో అప్పులు మరింత పెరిగాయి.ఈ ఆందోళనతో శుక్రవారం ఉదయం 11 గంటలకు గుర్తు తెలియని పురుగుమందు సేవించాడు. కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి అక్కడి నుండిప్రజ్ఞాపూర్ అతిధి ఆసుపత్రి కి తరలించారు మెరుగైన వైద్యం కోసం లోటస్ క్యూర్ ఆసుపత్రులకు చికిత్స కోసం తరలించారు. శనివారం ఉదయం 10 గంటలకు ఆర్ వి యం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.ఈ మేరకు తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మార్కుక్ ఎస్ ఐ యునస్ అహ్మద్ అలీ తెలిపారు.

# ప్రమాదకరంగా రోడ్డు అదుపు తప్పితే అంతే

**మీడియా టుడే,ఆగస్టు16/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల నుండి మోత్కూర్ వెళ్లే రోడ్డు మోరి దగ్గర అదుపు తప్పితే అంతే అన్నట్లు ఉంది రోడ్డు పరిశీలించిన వార్డు మెంబర్ లోడి మణికాంత్ తెలంగాణ ఉద్యమ కారులు లోడి నరేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెర్ల నుండి మోత్కూర్ వరకు స్కూల్ బస్సులు మరియు రైతులు ద్విచక్ర వాహనలపై వెళ్తుంటారు ఇక్కడ రోడ్డు కాల్వ పక్కనే ప్రమాదకరంగా ఉంది అధికారులు తక్షణమే రక్షణ బరికెట్లు గాని రోడ్డు మరమ్మతులు చేసి ఆక్సిడెంట్ కాకుండా మరియు ప్రమాదం నుండి రక్షించే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

# ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

## రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్


యాదాద్రి భువనగిరి జిల్లా
మీడియా టుడే,ఆగస్టు 16:
రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరనిలోటని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక సుభాష్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పాత్రికేయ రంగంలో విశేష కృషిచేసి జర్నలిస్టుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి ఇబ్రహీం అని కొనియాడారు.ఆయన మృతి పట్ల దుర్భంధు వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశ్వర్,గౌరవ సలహాదారులు భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, సభ్యులు లవణం చంద్రశేఖర్, జినుకల శ్రీను, లవణం ఉపేందర్, బత్తుల గణేష్,నోముల శంకర్, కైరంకొండ సంతోష్, సంగిశెట్టి పాండు, వీరమళ్ళ రమేష్ వివిధ పార్టీల నాయకులు కూనూరి సాయికుమార్, నకిరేకంటి మొగులయ్య, పోచబోయిన మల్లేశం, బందెల రాములు, సాల్వర్ అశోక్,ఎండి. జమీరుద్దీన్,ఎండి అక్రమ్, మోటే రమేష్,బొడ్డు సురేందర్,కందుల హన్మంతు,బొడ్డుపల్లి లింగయ్య,ఇన్నాయత్ బైగ్,పల్లపు రవి, దావునూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ఘనంగా “యువ శక్తి సమ్మేళనం”

**మీడియా టుడే: బోధన్ । ఆగస్టు 16 । నిజామాబాద్ జిల్లా:**




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బోధన్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి కల్యాణ మండపంలో ఆదివారం “యువ శక్తి సమ్మేళనం” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యూరాలజిస్ట్ డా. శ్రీ రామకృష్ణ, బోధన్ నగర సంఘ్ చాలక్ శ్రీ గణేష్ రావు కులకర్ణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా శ్రీ ఆయుష్ పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు, ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం, సంస్థ చరిత్ర, దేశాభివృద్ధిలో యువత పోషించాల్సిన పాత్ర తదితర అంశాలను వివరించారు. దేశ నిర్మాణంలో యువశక్తి కీలకమని పేర్కొంటూ, యువత క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో సామాజిక బాధ్యత, దేశం పట్ల నిబద్ధత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువకులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ జర్నలిస్టుల సమావేశం

## నూతన కమిటీ ఎన్నికకు ఏర్పాట్లు



నారాయణఖేడ్‌లో జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్, జిల్లా జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రౌఫ్, ఈసీ మెంబర్ హసీబ్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న నూతన కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించేందుకు జర్నలిస్టులందరూ ఏకతాటిపైకి రావాలని కోరారు. వచ్చే నెల 6వ తేదీ ఆదివారం జరగనున్న నియోజకవర్గ కార్యవర్గ సమావేశాన్ని జర్నలిస్టులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక యూనియన్ ιఖఔజీ (×జీఖ) అని సయ్యద్ ఆసిఫ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు ఎం.ఏ. అలీమ్, జీవన్ రావు, వెంకటేశం, విఠల్, ఇస్త్రారీ వెంకటేశం, అశోక్, సత్తార్, జావిద్, సత్యం, భూమయ్య, కౌసర్, నాథేక్, సంజీవ్, బుగుడాల రాములు , రషీద్, సంతోష్, సంగమేశ్వర్ రెడ్డి, సంగప్ప సంజు ని సార్ హబీబ్ అంబాదాస్ మాణిక్ తదితర జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలి



**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 16.**

సూర్యాపేట పట్టణ ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందో త్సాహాల మధ్య ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న నివాసం నుంచి కోట మైసమ్మ అమ్మవారికి సమర్పించే పట్టు వస్త్రాల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలుస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ఓబీసీ మోర్చా బలోపేతానికి కృషి చేయాలి

## ఖమ్మం జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## ఉపాధ్యక్షుడిగా పొన్నం ఉపేందర్ నాయుడు



**ఖమ్మం: ఆగస్టు 16 వినోద్ మీడియా టుడే**

భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో ఓబీసీ మోర్చా కీలక పాత్ర పోషించాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఖమ్మం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా రేఖా సత్యనారాయణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా పొన్నం ఉపేందర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. బీజేపీకి మోర్చాలే బలమైన పునాదులని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నూతన కమిటీకి సూచించారు. పార్టీ కార్యక్రమాలను బూత్ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు సమష్టిగా పనిచేయాలని అన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేఖా సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ.. ఓబీసీ మోర్చాను పోలింగ్ బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ఉపేందర్ నాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రేఖా సత్యనారాయణ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అన్ని మోర్చాలతో సమన్వయం చేసుకుంటూ, మండల మరియు నియోజకవర్గ కమిటీలతో కలిసి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, పల్లపు వెంకన్న, ప్రధాన కార్యదర్శులు పిల్లలమర్రి వెంకట్, గంధసిరి వీరభద్రం గౌడ్, ఎల్. వెంకన్న, వేల్పుల సుధాకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు దొంతు జ్వాలా నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల నాగేంద్ర, మందడపు సుబ్బారావు, పుల్లయ్య చౌదరి, రవి గౌడ్, మాధవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ జన్మదిన వేడుకలు

## గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించిన ఎన్హెచ్ఆర్ఎస్జేసీ రాష్ట్ర చైర్మన్ రహీం

## హాజరైన కమిషన్ ప్రతినిధులు, ముఖ్య నాయకులు

**నారాయణఖేడ్/ జహీరాబాద్, ఆగస్టు 16:**



జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ గారి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ (చీ౧=ాజీజ) తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ గార్లకు రాష్ట్ర చైర్మన్ రహీం శాలువాలు కప్పి, భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారి చేత కేక్ కట్ చేయించి, పుష్పగుచ్ఛం (బొకే) అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గైని సాయిలు, రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్తి, జిల్లా కార్యదర్శి మైనొద్దీన్ ఖురేషి, జిల్లా చైర్మన్ వడ్ల దుర్గా ప్రసాద్, మానూర్ మండల అధ్యక్షుడు శిరోమణి, అంబేద్కర్ భవన్ ఇన్చార్జి భీమా సేన, ప్రముఖ నాయకులు యెక్నాథ్ తదితరులు పాల్గొని నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

## పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 16....**



నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి:పోలీస్ కమీషనర్ వెల్లడి...1) విగ్రహాల ప్రతిష్టాపన:- ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్,ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.2) శబ్ద కాలుష్యం నియంత్రణ:- ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని,ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు.పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.3) ఊరేగింపులు, సభల నిర్వహణ:- ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు.సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేదం గలదు.ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి.500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి.4) సార్వజనిక ప్రదేశాల్లో నియమాలు:- మాల్స్,సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్,బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి.ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి.) డ్రోన్ల వినియోగం పై ఆంక్షలు:- డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని,ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని , ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.6) నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుండిఅప్రమత్తం -జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు,వీసా, రవాణా,టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.7)” ఎ “ సర్టిఫికెట్ ఉన్న సినిమాల వీక్షణం:- నిజామాబాద్ జిల్లాలో “ ఎ “ (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు8)బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం:- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది.ముఖ్యగమనిక పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినఅతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు/ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్.అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:16-08-2026 నుండి తేది:31-08-2026 వరకు అమలులో ఉంటుంది.కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 16**

కీసర సర్కిల్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఉత్సవాలలో పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమలరెడ్డి, కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్కూరి నాగేష్, సీనియర్ నాయకులు మెట్టు మహేందర్ యాదవ్, నల్ల నారాయణరెడ్డి, స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వీరశైవ ధార్మిక కార్యక్రమం

**జగిత్యాల మీడియా టుడే - ఆగస్టు 16**



జిల్లా కేంద్రం లో వీరశైవ ధార్మిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు వీరశైవ భక్తులు, శివశరణులు, శరణిమణుల ఆధ్వర్యంలో సామూహిక ఇష్టలింగ పూజ, రుద్రాభిషేక కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీరశైవ ధార్మిక కార్యక్రమంలో భాగంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో జంటలతో వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగింది.కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. శివభక్తులు, శివశరణులు, శరణిమణులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మీడియా టుడే
సోమవారం,ఆగస్టు 17, 2026

# మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళు లర్పించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి
గోవర్ధన్ రెడ్డి

నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మృతదేహానికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నరసింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో పీపుల్స్ సార్ ఉద్యమంలో పనిచేసిన సమయంలో పేద ప్రజల కోసం న్యాయం జరిగే వరకు నరసింహారెడ్డి పోరాటం చేశారని గుర్తుచేశారు. ప్రజల కోసం ఆయన చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు నేటికీ కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. చల్మెడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.నరసింహారెడ్డి మృతి గ్రామానికి, ప్రజలకు తీరని లోటని కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ అధ్యక్షుడు సిహెచ్. నాగరాజు, మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్‌రెడ్డి, సతీష్‌రావు, గంజి నవీన్, చల్మెడ కిష్టాగౌడ్, రెడ్డి శెట్టి రవీందర్, పంపరి నగేష్, బన్నీగౌడ్, వినయ్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# కలెక్టరేట్‌లో నేటి ప్రజావాణి రద్దు

మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 16:



మెదక్ సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం (ఆగస్టు 17) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమీకృత కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఆగస్టు 17న మధ్యాహ్నం 12:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తమకు కేటాయించిన విధుల్లో నిమగ్నమై ఉండనున్నందున కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిని సోమవారం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.అయితే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాలు కూడా యథావిధిగా కొనసాగుతాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.

# అమీన్పూర్ లోని బీవీజీ లిక్కర్ మార్ట్‌లో మంటలు




అమీన్‌పూర్,ఆగస్టు16 (మీడియా టుడే):
అమీన్‌పూర్‌లోని బీవీజీ లిక్కర్ మార్ట్‌లో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దుకాణం మూసి ఉండటంతో ప్రమాద సమయంలో ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.2.5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు భారీ జన సమీకరణ

**ఉమ్మడి పాలమూరు నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలి: ఆనంద్ కుమార్ గౌడ్**



మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి:
హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 18న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరగనున్న నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి బీసీ, గౌడ సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాటమయ్య దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చారిత్రక ఘట్టమని, ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బీసీ, గౌడ సామాజిక వర్గాల ప్రజలు తరలిరావాల్సిన అవసరం ఉందన్నారు.విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలను సమీకరించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, ఏర్పాట్లు, ప్రయాణ సౌకర్యాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ చారిత్రక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీసీ, గౌడ సామాజిక వర్గాల నాయకులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

# మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం




మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 16:
మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మెదక్ తెలంగాణ రక్షణ సేన--టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ పట్టణంలోని పిల్లికోటియాల బస్తీ దవాఖాన, డబుల్ బెడ్‌రూమ్ వద్ద మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింధు హాస్పిటల్స్, హైటెక్ సిటీ, హైదరాబాద్ వారి సహకారంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిబిరం కొనసాగింది.ఈ సందర్భంగా బట్టి అజయ్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. మహిళల్లో క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.శిబిరంలో ఒక్కో మహిళకు సుమారు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు విలువైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ముఖ్యంగా ఛెస్ట్ ఎక్స్‌రే, మామోగ్రామ్‌తో పాటు మహిళలకు సంబంధించిన వివిధ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో క్యాన్సర్ నిర్ధారణ అయిన మహిళలకు సింధు హాస్పిటల్స్‌లో ఉచితంగా సర్జరీలు, అవసరమైన చికిత్స అందించే కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నట్లు బట్టి అజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన--టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్పా రమేష్, నందకిశోర్, కాసాపురం అశోక్, జంగం నాగరాజు, వేపూరి శ్రీనివాస్, ప్రేమ్, మధు కార్తీక్, ముహమ్మద్ సమీర్, జుబేర్, సాయి, రిజ్వాన్, చంద్రపాల్ సార్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అలాగే సింధు హాస్పిటల్స్ యాజమాన్యం, స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు శిబిరంలో పాల్గొని మహిళలకు వైద్య పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు అందించారు.ప్రజాసేవే లక్ష్యంగా మెదక్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని బట్టి అజయ్ తెలిపారు. రానున్న వారాల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి క్యాటరాక్ట్ సర్జరీలు, ఇతర కంటి శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా అందించే కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు.

# యమదారిగా కట్టకొమ్ముగూడెం జంక్షన్

**అండర్ పాస్,సర్వీస్ రోడ్డు కోసం ప్రజల ఆక్రందన ప్రతి రోజు ప్రాణాలతో చెలగాటం**

**గ్రామాల నుండి విద్యార్థులు ఆటోలలో హైవే దాటుతున్న భయంకర దృశ్యాలు**

**ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్**



చిలుకూరు ఆగస్టు16(మీడియా టుడే ):
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలోని చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం జంక్షన్ ప్రజలకు యమదారిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జాతీయ రహదారిని దాటాలంటే ప్రతి క్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు వాపోతున్నారు.ఈ ప్రమాదకర పరిస్థితుల కారణంగా ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోగా,మరెందరో తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు చెబుతున్నారు కట్టకొమ్ముగూడెం జంక్షన్ అనుకుని ఉన్న ఈశ్వరరావు వెంచర్ సమీపంలో అండర్పాస్ వరకు సర్వీస్ రోడ్డు కల్పిస్తే హైవే దాటకుండా బాబు నగర్,కట్ట కొమ్ముగూడెం(రామాపురం),నరసింహపురం, ల్లగూడెం,కొత్త కొండాపురం, పాత కొండాపురం,చేన్నారి గూడెం,ఆచార్యగూడెం తదితర గ్రామాల ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించే అవకాశం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామాల నుండి ఆటోలలో విద్యార్థులు,మహిళలు, వృద్ధులు,రైతులు, ఉద్యోగులు ప్రతి రోజు ఈ రహదారిని దాటే సమయంలో తీవ్ర భయాందోళ నలకు గురవుతున్నారని పేర్కొంటున్నారు.అత్యంత వేగంగా దూసుకెళ్తున్న కార్లు, లారీలు, ఇతర భారీ వాహనాల కారణంగా రోడ్డు దాటడం సాహసంగా మారిందని ప్రజలు అంటున్నారు. రాత్రి వేళల్లో తగినంత వెలుతురు లేకపోవడం, వాహనాల వేగం అధికంగా ఉండడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడిన తర్వాత పరిస్థితి మరింత భయానకంగా మారుతోందని, రోడ్డు దాటే వరకు అటో... ఇటో... చూస్తూ ప్రాణభయంతో ముందుకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.ఈ సమస్యపై గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అండర్ పాస్ నిర్మాణం కోసం పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య మాత్రం యథాతథంగానే ఉందని తెలిపారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు, జాతీయ రహదారుల అధికారులు, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి హుజూర్ నగర్ అండర్ పాస్ వైపు 1 కిలోమిటర్ వాహనాల రాకపోకలను రాంగ్ రూట్ లో కాకుండా లిఈశ్వరరావు వెంచర్ సమీపంలో అండర్పాస్ వరకు సుమారు 250 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం కట్టకొమ్ముగూడెం జంక్షన్ వద్ద నెలకొన్న పరిస్థితులు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుండగా, అండర్ పాస్ నిర్మాణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి

**చేపూరి కొండలు ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల గోడ పత్రిక విడుదల**




చిలుకూరు:- ఆగస్టు 16 (మీడియా టుడే )
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందని, భవిష్యత్తులో నేటి యువత చేతిలో బిజెపికి గోర పరాభవం తప్పదని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు హెచ్చరించారు. విద్య, వైద్యం ప్రైవేటీకరణను, కార్పొరేటి కరణను వ్యతిరేకిస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, సబ్బండ వర్గాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూసెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను చిలుకూరు మండలం బేతవోలు గ్రామం సిపిఐ కార్యాలయం లో ఏఐవైఎఫ్ చిలుకూరు మండల నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ 2014 ఎన్నికలకు ముందు తమకు అధికారం కేటాయిస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను సృష్టిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ వ్యక్తులకు ధారా దత్తం చేసిందని విమర్శించారు.దేశ అభివృద్ధి అంటే కొద్దిమంది సంపద పెరగడం కాదని, ప్రజలందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, శాస్త్రీయ దృక్పథం బలపడటమే నిజమైన అభివృద్ధి అని వారు ఉద్ఘటించారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ రంగాన్ని కాపాడడం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడం, విద్య, వైద్యాన్ని హక్కులుగా అమలు చేయడం, రైతు, కార్మిక, యువజన ప్రయోజనాలను కాపాడే ప్రజా విధానాలను అవలంబించడం ప్రతి ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యతన్నారు . ప్రజలు ప్రశ్నిస్తే వారిని అణచివేయడం కాదని , వారి సమస్యలను పరిష్కరించడమే ప్రజాస్వామ్య పాలన లక్షణం అని వారు అన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరిగే ~ాక్షి తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో ఉపాధి, విద్య, వైద్యం, ప్రజాస్వామ్య హక్కులు, యువజన సమస్యలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని వారు తెలిపారు. యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ చిలుకూరు మండలం ప్రధాన కార్యదర్శి కడారు మధు ఉపాధ్యక్షుడు ముస్కూల శ్రీనివాసరెడ్డి, బాలేబోయిన మహేష్, బెజవాడ సతీష్, పిల్లుట్ల రవి, నెమ్మది గురుస్వామి, షేక్ నాగుల్ మీరా, కాసాని అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అంబేద్కర్ సంఘం. రాష్ట్ర అధ్యక్షుడిగా వెలమకంటి దయాకర్ ఏకగ్రీవంగా ఎన్నిక




శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 16
మియాపూర్ ప్రాంతంలోని ఎం ఎ నగర్ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య నివాసం వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నాడు లాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన మేకల చేరాలు ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కమిటీ సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం సందర్భంగా రాష్ట్ర కమిటీని మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానించి,రెండు గంటల పాటు చర్చించిన తర్వాత, రాష్ట్ర ఉపాధ్యక్షుల కొనసాగుతున్న వెలమకంటి దయాకర్ ను నూతన రాష్ట్ర కమిటీకి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా మరో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న పారంది స్వామిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నియమించడం జరిగింది. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన పోతరాజు లాలయ్య ను అదే విధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పనిచేసిన జన్ను నరసయ్యల ను రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నియమించబడినది. నూతన అధ్యక్షులుగా వెలమకంటి దయాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెల జయశ్రీ, రాష్ట్ర కార్యదర్శి డప్పు నగేష్, హైదరాబాద్ గ్రేటర్ అధ్యక్షులు ఘనపురం రవిందర్, గోదారి భాగ్యలక్ష్మి, ఎన్. వి దీప, సుధారాణి, సౌజన్య, వరప్రసాద్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రాగం సుజాత యాదవ్ గారి మృతి పట్ల సంతాపం తెలిపిన సీడబ్ల్యుసి మెంబర్ డాక్టర్ ఎన్. రఘువీర రెడ్డి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 26**

తెలంగాణ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు కీ.శే. రాగం సుజాత యాదవ్ స్వర్గస్తులయ్యారని తెలిసి ఏఐసిసి సీడబ్ల్యుసి సభ్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు శ్రీ రఘువీర రెడ్డి గారు నల్లగండ్లలోని కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ స్వగృహానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా రఘువీర రెడ్డి రాగం నాగేందర్ యాదవ్ గారిని మరియు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రాగం సుజాత యాదవ్ సేవలు చిరస్మరణీయం...రాగం సుజాత యాదవ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు చేసిన సేవలు మరువలేనివని రఘువీర రెడ్డి కొనియాడారు. వారి మృతి సామాజిక రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయవేదిక జిల్లానూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**సామజిక న్యాయ వేదిక నూతన జిల్లా అధ్యక్షులుగా ఆకుల సుభాష్ ముదిరాజ్"**

**జిల్లాలో బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకు పని చేస్తాం"**

**సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు యోషబోయిన సాంబయ్య యాదవ్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు16**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సామాజిక న్యాయ వేదిక జిల్లా కమిటీ ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు యోసబోయిన సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని తేజస్విని జూనియర్ కాలేజీ లో జరిగిన కార్యక్రమానికిజిల్లా లోని అన్ని మండలాల బి సి,ఎస్ సి, ఎస్ టీ అన్ని వర్గాల ముఖ్య నాయకులు పాల్గొని అన్ని విషయాల పట్ల చర్చించన అనంతరం జిల్లా అధ్యక్షులగా ముదిరాజ్ సామజిక వర్గానికి చెందిన ఆకుల సుభాష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా గౌడ సామాజిక వర్గానికి చెందిన బండి సుదర్శన్ గౌడ్ యాదవ సామాజిక వర్గానికి చెందిన బత్తుల శ్రీధర్ యాదవ్,ప్రధాన కార్యదర్శగా మాదిగ సామజిక వర్గానికి చెందిన మల్యాల రవి గౌరవ అధ్యక్షులగా కుమ్మరి సామజిక వర్గానికి చెందిన దామెరుపుల మధు స్వామి,కార్యదర్శులుగా గామున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సరువు కుమారస్వామి,యాదవ సామాజిక వర్గానికి చెందిన కప్పల శ్రీనివాస్ యాదవ్, సహాయ కార్యదర్శులుగాగా లంబాడ సామజిక వర్గానికి చెందిన బానోతూ రాజు నాయక్,విశ్వ బ్రాహ్మణ సామజిక వర్గానికి చెందిన ముత్తోజు వీణ చారి, కోశాధికారి గా రజక సామాజిక వర్గానికి చెందిన పసునూటి శంకర్, ఈ కార్యక్రమంలోఎస్ టీ సామజిక రాష్ట్ర అధ్యక్షులుధరవత్ దేవా నాయక్ సామాజిక రాష్ట్ర నాయకులు, రాష్ట్ర నాయకులు బూరరమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంపటి భువన సుందర్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవికుమార్,సామజిక గౌరవ సలహాదారులు రొంటాల లింగారెడ్డి, కుంట్ల ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ మోర రాజన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ కాలనీలో ఘనంగా బోనాల జాతర

**- శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ**

**- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీ ప్రజలు**

**ఉప్పల్, ఆగస్టు 17(మీడియా టుడే ప్రతినిధి)**



సెవెన్ హిల్స్ కాలనీలో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన జాతరలో కాలనీ ప్రజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ ప్రజలు సమన్వయంతో బోనాల జాతరను విజయవంతంగా నిర్వహించారు.

# మద్యం తాగి వాహనాలు నడపరాదు ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 16**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఆదివారం సాయంత్రం వలిగొండ ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం తాగి వాహనాలను నడుపుతూ పోలీసులకు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మద్యం తాగి ఎవరైనా వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడినట్లైతే పదివేల రూపాయల జరిమానా లేదా జైలు శిక్ష విధిస్తారు. కాబట్టి ప్రజలందరూ చట్టానికి లోబడి నడుచుకుంటూ ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపవద్దని వాహనదారులను ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కంది వెంకట్ రాంరెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు16/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు,కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి, నాంచారి పేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్, మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, పైళ్ల దయాకర్ రెడ్డి, బచ్చే పర్వతాలు, గణ గణ నాగరాజు, పోతగాని సత్యనారాయణ,పైళ్ళ నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి ,మల్లారెడ్డి ,గంధ మల్ల కరుణాకర్, గంధ మల్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తూ ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలి

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 16**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తూ ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్యులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సీపీఎం మెదక్ ఏరియా కార్యదర్శి కె. మల్లేశం డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి నెలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ), జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేయాలని కోరారు.ఈ సందర్భంగా కె. మల్లేశం మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కొంతమంది వైద్యులు సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్, ఏరియా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కొంతమంది వైద్యులు ప్రభుత్వ విధులకు ప్రాధాన్యత ఇవ్వకుండా సొంత ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణపై దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు.ఎంసీహెచ్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో రెండు దఫాలుగా ధర్నా నిర్వహించిన తర్వాతే అధికారులు స్పందించారని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్య సమస్యలు, మహిళలకు స్నానపు గదుల కొరత, రోగుల వెంట వచ్చే అటెండర్ల కోసం షెడ్డు మరమ్మతులు వంటి సమస్యల పరిష్కారం కోసం కూడా ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్థానికంగా ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు తమ సొంత వ్యాపారాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో పేదలు, గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని, వివిధ కారణాలు చూపుతూ కొంతమంది రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆగస్టు 10న నాగసంపల్లి నుంచి వచ్చిన గర్భిణి శ్రీలత, ఆమె భర్త శ్రీరామ్‌కు రక్తం అవసరమని, రూ.1,800 చెల్లిస్తే రక్తం ఎక్కిస్తామని చెప్పి డబ్బులు తీసుకున్నారని, అయితే రక్తం ఎక్కించకుండా ఆగస్టు 11న డెలివరీ చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ఏరియా ఆసుపత్రికి పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నారని, అయితే కొంతమంది వైద్యులు రోగుల పట్ల సకాలంలో స్పందించడం లేదని మల్లేశం ఆరోపించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తూ ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్యులపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం మెదక్ ఏరియా కమిటీ డిమాండ్ చేసింది. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల హాజరు, సమయపాలన, రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించేందుకు డీఎంహెచ్ఓ, జిల్లా కలెక్టర్ ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి తనిఖీలు నిర్వహించాలని కోరారు.

# పోక్సో కేసుల విచారణలో వేగం పెంచాలి

**-సిపి సాయిచైతన్య ప్రత్యక్ష సమీక్ష సమావేశం**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 16 :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన పోక్సో కేసులపై సిపి. సాయి చైతన్య ప్రత్యేకంగా సమీక్షించారు. సిపి కార్యాలయంలో ఆదివారం పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఒక్కోకేసు పరిశీలన జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన చిన్నారులపై లైంగిక దాడులు, లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులను ఒక్కొక్కటిగా సిపి. పరిశీలించారు. ఆయా కేసుల్లో ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు, నిందితుల గుర్తింపు, అరెస్టులు, సేకరించిన ఆధారాలు, సాక్షుల వివరాలు, బాధిత చిన్నారుల వాంగ్మూలాలు, కేసుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేసులో దర్యాప్తు ఏ దశలో ఉందనే విషయాన్ని క్షుణ్ణంగా సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తించారు. నిందితులను త్వరగా పట్టుకోవాలి నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి అరెస్టు చేయాలని బాధిత చిన్నారులకు త్వరితగతిన న్యాయం జరిగేలా దర్యాప్తును వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని సిపి. అధికారులతో పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో చిన్నారుల భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బాధితుల పట్ల సున్నితమైన వైఖరితో వ్యవహరించాలన్నారు. కేసుల దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన ఎఫ్ఎస్ఎల్ పరీక్షలను త్వరితగతిన పూర్తి చేయించి నివేదికలు పొందాలని ఆదేశించారు. అదేవిధంగా బాధితులు, నిందితులకు సంబంధించిన మెడికల్ ఎగ్జామినేషన్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కేసుల్లో లభించిన సీసీటీవీ ఫుటేజీ, మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలు, ఇతర సాంకేతిక ఆధారాలను నిబంధనల ప్రకారం సేకరించి, వాటిని దర్యాప్తులో సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సాయిచైతన్య సూచించారు. సాక్షుల వాంగ్మూలాలు, ఇతర కీలక ఆధారాలను పకడ్బందీగా




నమోదు చేసి కేసులు కోర్టులో బలంగా నిలిచేలా దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. డీసీపీ అడ్మిన్ శుభంప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు శ్రీధర్ రెడ్డి, మల్లేషం, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి మెదక్ జిల్లాలో పర్యటన

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 16**

: రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీస్, గనులు-- భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి సోమవారం (ఆగస్టు 17) మెదక్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పర్యటనకు సంబంధించిన సవరించిన అధికారిక షెడ్యూల్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి పంపించారు.పర్యటనలో భాగంగా ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ మంత్రి నివాసం నుంచి రోడ్డు మార్గంలో మెదక్ జిల్లాకు బయలుదేరి ఉదయం 10 గంటలకు మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ శాంతా బయోటెక్‌లో జీూదీ (వీజూ×జ) పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.అనంతరం ఉదయం 10.30 గంటలకు మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో టూప్రాన్‌లో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ) భవనాన్ని ప్రారంభిస్తారు. 10.45 గంటలకు కూచారం నుంచి బయలుదేరి 11.15 గంటలకు చేగుంట మండల కేంద్రానికి చేరుకుంటారు. అక్కడ ఖ+దీఎ భవనాన్ని ప్రారంభించనున్నారు.మధ్యాహ్నం 12 గంటలకు మెదక్ పట్టణానికి చేరుకుని మెదక్ కోట వద్ద పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు మెదక్‌లోని ఐడీఓసీలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను ప్రారంభించనున్నారు. 1.30 గంటలకు భోజనం అనంతరం 2 గంటలకు మెదక్ నుంచి నర్సాపూర్‌కు బయలుదేరుతారు.మధ్యాహ్నం 2.30 గంటలకు నర్సాపూర్‌లోని సాయి కృష్ణ గార్డెన్స్‌లో పంటల వైవిధ్యీకరణపై అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 3 గంటలకు నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌కు బయలుదేరి సాయంత్రం 4 గంటలకు చేరుకుంటారు. మంత్రి పర్యటన సందర్భంగా అవసరమైన వసతి, రవాణా, ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్‌ను, భద్రత, పైలట్, ఎస్కార్ట్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీని అధికారిక సందేశంలో కోరారు.మంత్రి పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు సూచించారు.



REVISED

OFFICE OF THE HON'BLE MINISTER FOR LABOUR, EMPLOYMENT, TRAINING, FACTORIES AND MINES a GEOLOGY

T.P. No. 18/2026 Date: 16 Aug 2026

WIRELESS MESSAGE

| From | To |
|---|---|
| Sri. A.V Ramana Rao, Private Secretary to Hon'ble Minister for Labour, Employment Training, Factories and Mines & Geology, Govt. of Telangana | 1. The Collector & District Magistrate, Medak District. 2. The Superintendent of Police of Medak District |

Repeat To:
ALL THE MINISTERS / MPs / MLCs a MLAs OF DISTRICT.

Inform To:
The District Level Officers of Labour, Employment, Training & Factories, Mines a Geology.

Following is the tour programme of
SRI. DR. G. VIVEK VENKATASWAMY,
Hon'ble Minister for Labour, Employment Training, Factories and Mines a Geology, Govt. of Telangana.

| Time | Departure / Arrival | Location | Mode of Transport |
|---|---|---|---|
| 17 AUGUST 2026: | | | |
| 08.30 AM | Departure | Minister Residence Quarters, Banjara Hills to Manoharabad (M), Medak District | By Road |
| 10.00 AM | Arrival | Muppireddypally (V), Manoharabad (M), Medak District | |
| 10.00 AM | | ➤ Launching of JOB (MESIC) Portal at Shantha Biotech, Muppireddypally (V), Manoharabad (M) | |
| 10.30 AM | | ➤ Inauguration of KGBV Building, Toopran at Kucharam (V), Manoharabad (M) | |
| 10.45 AM | Departure | Kucharam (V), Manoharabad (M) | By Road |
| 11.15 AM | Arrival | Chegunta (V) & (M) | |
| 11.15 AM | | ➤ Inauguration of KGBV Building at Chegunta (V) & (M) | |
| 11.30 AM | Departure | Chegunta (V) & (M) | By Road |
| 12.00 PM | Arrival | Medak Town & District | |
| 12.00 PM | | ➤ Launching of Postal cover on Medak Fort at Medak Fort | |
| 12.30 PM | | ➤ Launching of New Smart Ration Cards at IDOC, Medak | |
| 01.30 PM | | - Lunch | |
| 02.00 PM | Departure | Medak Town & District | By Road |
| 02.30 PM | Arrival | Narsapur, Medak District | |
| 02.30 PM | | ➤ Crop Diversification awarness Programme at Sai Krishna Gardens in Narsapur | |
| 03.00 PM | Departure | Narsapur, Medak District | By Road |
| 04.00 PM | Arrival | Banjara Hills, Hyderabad | |

The Collector & District Magistrate, Medak District is requested to arrange accommodation, transport, other prescribed protocol courtesies & the Superintendent of Police, Medak is requested to provide necessary Pilot, Escort Security and Bandobust arrangements to the Hon'ble Minister & entourage during the above tour.

Note: Further any clarification please contact duty PS/PSO:
PSO: 8712563717 / 9492461258

(A.V. RAMANA RAO)

# జనప్రియ నైల్ వ్యాలీలో పార్కింగ్ పేరుతో రూ.2.5 కోట్ల వసూళ్ల ఆరోపణలు




**అమీన్‌పూర్, ఆగస్టు 16 (మీడియా టుడే):**

అమీన్‌పూర్‌లోని జనప్రియ నైల్ వ్యాలీ అపార్ట్‌మెంట్‌లో పార్కింగ్ స్థలాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. పార్కింగ్ స్థలాలు ఇప్పిస్తానని చెప్పి ప్రకాశ్ అనే వ్యక్తి తమ వద్ద నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు బాధిత నివాసితులు ఆరోపిస్తున్నారు. ప్రకాశ్ గత నాలుగు రోజులుగా అందుబాటులో లేకపోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు వారు తెలిపారు.జనప్రియ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి పార్కింగ్ స్థలాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.1 లక్ష నుంచి రూ.17 లక్షల వరకు డబ్బులు తీసుకున్నట్లు బాధితులు పేర్కొన్నారు. సుమారు 50 మంది నుంచి మొత్తం రూ.2.5 కోట్ల వరకు వసూలు చేసినట్లు ఆరోపించారు. అనంతరం పార్కింగ్‌కు సంబంధించిన అగ్రిమెంట్లను తమకు అందజేశారని, వాటి ప్రామాణికతపై అనుమానాలు ఉన్నాయని తెలిపారు.గత నాలుగేళ్లుగా ఈ వ్యవహారం కొనసాగుతోందని, ప్రస్తుతం ప్రకాశ్ అందుబాటులో లేకపోవడంతో అసలు విషయం బయటకు వచ్చిందని బాధిత నివాసితులు పేర్కొన్నారు. తాము చెల్లించిన డబ్బులకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించడంతో పాటు పార్కింగ్ స్థలాల కేటాయింపుపై స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**పోలీసులకు ఫిర్యాదు**

ఈ వ్యవహారంపై బాధిత నివాసితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి, డబ్బుల వసూళ్లు, అగ్రిమెంట్ల వాస్తవికత, పార్కింగ్ స్థలాల కేటాయింపునకు సంబంధించిన నిజాలను వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను కోరారు.

**మేనేజ్‌మెంట్ వెంటనే స్పందించాలి**

జనప్రియ మేనేజ్‌మెంట్ ఈ వ్యవహారంపై వెంటనే స్పందించి బాధితుల సమస్యకు పరిష్కారం చూపాలని నివాసితులు కోరుతున్నారు. ప్రకాశ్ వ్యవహరించిన తీరుపై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, తాము చెల్లించిన డబ్బులు, పార్కింగ్ స్థలాల విషయంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు బాధితుల ఆవేదనను పరిగణనలోకి తీసుకోవాలని నివాసితులు కోరారు.

# జాతీయ సమైక్యత అవార్డు అందుకున్న - సిద్దెల హుస్సేన్

**పినపాక ఆగష్టు 16(మీడియా టుడే ):** 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా " వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు 2026 ను ప్రముఖ తెలంగాణ ప్రజా గాయకుడు, బిటియస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్ అందుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన ఆనంద లహరి నిర్వహించిన జాతీయ సమైక్యత కార్యక్రమంలో భాగంగా, హైదరాబాదులోని రవీంద్రభారతిలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతుల మీదుగా సిద్దెల హుస్సేన్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సిద్దెల హుస్సేన్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత అవార్డు రావడం చాలా ఆనందదాయకమని, ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంచే విధంగా, బాధ్యతాయుతంగా, ప్రజల్ని చైతన్యవంతం చేసే దిశగా తీర్చిదిద్దాలని, కర్తవ్యాన్ని ఈ అవార్డు తనకు బాధ్యతను గుర్తు చేసిందని సిద్దెల హుసేన్ అన్నారు. అంతేకాకుండా కవులు కళాకారులు. దేశం గర్వించే విధంగా, దేశ సమైక్యతను చాటే విధంగా వారి కలాలకు గళాలకు పదును పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ పెద్దలు జెన్నీ, దైవజ్ఞ శర్మ, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏసీపీ నరేష్ రెడ్డి, వంశీ ఎంటర్టైన్మెంట్స్ అధినేత రాజు, ఆనందలహరి ఫౌండర్ మల్లం రమేష్ గారు, ప్రముఖ కమెడియన్లు నాగసాయి,మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రను విస్మరించిన వందేమాతరం వివాదం!

భారత స్వాతంత్ర్యోద్యమ చారిత్రక చిహ్నమైన బంకించంద్ర ఛటర్జీ 'వందేమాతరం' గీతం విరచితమై 150 సంవత్సరాలైన సందర్భంగా కొనసాగుతున్న వివాదం నిరర్థకమైనది. చరిత్రను విస్మరించి వ్యాఖ్యలు చేయడం సరికాదు. 1937లో జరిగిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ విజయం సాధించి వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాల నేర్పాటు చేసింది. అయితే బెంగాల్‌లో ముస్లిం లీగ్ నాయకుడు ఎ.కె.ఫజ్లుల్ హక్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలో చేర్చుకునే ఒదుకు ఫజ్లుల్ హక్ సుముఖత చూపినా అందుకు కాంగ్రెస్ అంగీకరించలేదు. కాంగ్రేసేతర ప్రభుత్వం నెలకొనడంతో బెంగాల్‌లో హిందూ%-%ముస్లిం వర్గాల మధ్య రాజకీయంగానూ, సామాజికంగానూ విభేదాలు తీవ్రమయ్యాయి. జాతిని దైవిక మాతృమూర్తిగా వ్యక్తీకరించిన వందేమాతరం గీతంలోని హిందూ ప్రతీకవాదం, దుర్గామాత ప్రస్తుతికి వ్యతిరేకంగా ముస్లిం నాయకులు ఆందోళన చేస్తున్న రోజులవి. వందేమాతరంను జాతీయగీతంగా స్వీకరించకూడదనేది ముస్లింల డిమాండ్. దేశవ్యాప్తంగా మత సామరస్యాన్ని దెబ్బతీసే అవకాశమున్నందున ఈ వివాదంలో జోక్యం చేసుకోవడం జాతీయ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వానికి అనివార్యమయింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సంప్రదించింది. వందేమాతరం గీతంలోని మొదటి రెండు చరణాలను జాతీయగీతంగా ఆలపించవచ్చని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ విశ్వసించే అహింసా సిద్ధాంతం, లౌకికవాద విలువలకు వందేమాతరం గీతం పూర్తిగా విరుద్ధమైనందున **National Anthem** గా స్వీకరించేందుకు అది యోగ్యమైనది కాదని కృష్ణ కృపలానీ (రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, ఠాగూర్ స్వంత మనుమడు) అక్టోబర్ 1937 'విశ్వభారతి న్యూస్'లో రాసిన ఒక వ్యాసంలో వాదించారు. 1896లోనే వందేమాతరం గీతానికి స్వరరచన చేసిన రవీంద్రుడు తన 70వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆ గీతంపై ఆలోచనాత్మక అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 'వందేమాతరం' బదులుగా '%ఖుఅఎవ ఎత్ఖ్ఝుఝఎ%' (వందే వ్రతనం) ను పాటించాలని అంటే మాతృభూమికి, మానవాళికి సేవ చేసే 'ప్రతిజ్ఞ'కు నిబద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వందేమాతరంలో దుర్గామాతను స్తుతించే శ్లోకాలు ఉన్నందున ముస్లింలు ఆ గీతాన్ని జాతీయగీతంగా అంగీకరించేందుకు ఒప్పుకోలేదు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో ఆ గీతం ఒక విడదీయరాని భాగంగా ఉన్నందున వందేమాతరం **National Anthem** అయ్యేందుకు అర్హమైనది అని సదాచార హిందువులు, ముఖ్యంగా స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్నవారు విశ్వసించారు. బంకించంద్ర గేయంపై తన అభిప్రాయం చెప్పాలని రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సుభాష్ చంద్రబోస్ వ్యక్తిగతంగా కోరారు. 'సాహిత్య రచన అయిన 'ఆనందమఠ్' నవలలో వందే మాతరం ఉండడం సముచితమేనని, అయితే దానిని జాతీయగీతంగా స్వీకరించడం సరికాదని రవీంద్రుడు స్పష్టం చేశారు. "వందేమాతరంలోని ప్రధానభాగం దుర్గామాతను ప్రస్తుతించే స్తోత్రాలు. ఈ విషయమై ఎటువంటి చర్చ అవసరం లేదు. బంకించంద్ర ఛటర్జీ ఆ గీతంలో మాతృభూమిని ఒక హిందూ దేవతగా ఆరాధించాడు. ఎంత దేశభక్తుడయిన ముస్లిం కూడా మాతృభూమిని ఒక హిందూదేవతగా ఆరాధిస్తాడని భావించలేము. ఈ ఏడాది దుర్గాపూజ సందర్భంగా పలు పత్రికల ప్రత్యేక సంచికలు వందేమాతరం చరణాలను ఉటంకించాయి. ఆ గీతాన్ని దుర్గామాత స్తుతిస్తోత్రంగా సదరు పత్రికల సంపాదకులు భావిస్తున్నారనేందుకు అదే నిదర్శనం. 'ఆనందమఠ్' సాహిత్య రచన గనుక అందులో వందేమాతరం గీతం ఉండడం సముచితమే అయినప్పటికీ సకల మతాల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు లాంటి ప్రదేశంలో దాన్ని ఆలాపించడం సరికాదు. అందుకు సర్వజనామోదం ఉండదు' అని సుభాష్ బోస్‌కు రాసిన లేఖలో ఠాగూర్ పేర్కొన్నారు. సుభాష్ బోస్ ఈ వివాదంపై బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. వందే మాతరంపై ఆయన మౌనం ఆ గీతం మద్దతుదారులను నిరాశపరిచింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1937లో కలకత్తాలో సమావేశమయింది. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఆచార్య జేబీ కృపలానీ మొదలైన వారందరూ ఆ సమావేశంలో పాల్గొన్నారు. వందేమాతరంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే కాంగ్రెస్ సమావేశాలలో ఆలాపించాలని ఆ సమావేశంలో నిర్ణయించారు. ఆ గీతంపై ముస్లిం దృక్కోణాన్ని కాంగ్రెస్ అంగీకరించిదని ఆ నిర్ణయం స్పష్టం చేసింది. కాంగ్రెస్ నిర్ణయం బెంగాల్ హిందువులకు ఆశాభంగం కలిగించిందని శరత్ బోస్ (సుభాష్ అన్నయ్య) అన్నారు. మహారాష్ట్రలో సైతం కాంగ్రెస్ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిగాయి. **National Anthem**ను ఎంపిక చేసేందుకు మౌలానా ఆజాద్, నెహ్రూ, సుభాష్, ఆచార్య నరేంద్రదేవ్‌లతో కాంగ్రెస్ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆ కమిటీకి సలహాదారుడు. సుభాష్ బోస్‌కు రవీంద్రుడు రాసిన ఒక వ్యక్తిగత లేఖలో వ్యక్తం చేసిన భావాలను ఉటంకిస్తూ జాతీయగీతంపై ఆయన ఇచ్చిన సలహాపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక ప్రకటనను విడుదల చేసింది. సీడబ్ల్యూసీ నిర్ణయాన్ని జాతీయవాద పత్రికలు విమర్శించాయి. అయితే సుభాస్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. ?కాంగ్రెస్ నుంచి వెలివేత తరువాత కూడా సుభాష్ బోస్ తన తొలి వైఖరికే నిబద్ధమయ్యారు. కాంగ్రెస్ జాతీయ సంస్థ అని, అన్ని మతాల వారి మనోభావాలను అది గౌరవించవలసి ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. 1938లో బంకించంద్ర ఛటర్జీ శత జయంత్యుత్సవాల సందర్భంగా వందేమాతరం వివాదాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఆ గీతం మొత్తాన్ని జాతీయ గీతంగా ప్రకటించాలనే డిమాండ్ గట్టిగా వచ్చింది. అయితే సుభాష్ బోస్ ఈ డిమాండ్‌కు మద్దతునివ్వలేదు. కాంగ్రెస్ నిర్ణయమే ప్రభావశీలంగా ఉండిపోయింది. జన గణ మన గీతం భారతజాతిని సమ్మిళిత దృక్పథంతో దర్శించిందిబీ ఆసేతు హిమాచలం వర్ధిల్లుతోన్న భౌగోళిక (ప్రాంతాలు, పర్వతాలు, నదులు) బహుళత్వాన్ని సూచిస్తుందిబీ బహుళ మత సంప్రదాయాలు, సంస్కృతుల మహత్వాన్ని వ్యక్తం చేస్తుంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని దర్శిస్తూ జాతీయ సమైక్యతా భావాన్ని ప్రోత్సహించే సామర్థ్యమున్నందునే రవీంద్రుని విరచితమైన 'జన గణ మన'ను 'నేషనల్ ఏంథెమ్'గా కాంగ్రెస్ ఆమోదించింది. ఈ నిర్ణయాన్ని మౌలానా ఆజాద్, ఇతర జాతీయవాద ముస్లింలు బలపరిచారు. బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం, రవీంద్రనాథ్ ఠాగూర్ 'జన గణ మన' గీతాల్లో దేన్ని నేషనల్ ఏంథెమ్‌గా స్వీకరించాలనే వివాదం హిందువులు, ముస్లింలకూ సంతృప్తికరంగా, సుహృద్భావంతో పరిష్కృతమయింది. దుర్గామాత ప్రస్తావన లేని, వందేమాతరంలోని మొదటి రెండు చరణాలను సమస్త భారతదేశానికి సమ్మతమైన 'నేషనల్ సాంగ్' రూపంలో అంగీకరించారు. కవిగా, దార్శనికుడుగా రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఉన్న మహోన్నత గౌరవ ప్రతిష్ఠలు, ఆయన తార్కిక, నిష్పాక్షిక వైఖరి అందుకు విశేషంగా దోహదం చేశాయి. సుభాష్ బోస్ 'ఆజాద్ హింద్ ఫౌజ్' (భారత జాతీయ సైన్యం) ఈ రెండింటినీ అదే హోదాలో స్వీకరించింది. 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత '%చీఫ్అశీఖుశ్రీ ాఅత్ష్ట్రవఎ%' అవసరాన్ని గుర్తించారు. ఐక్యరాజ్యసమితిలో 'జన గణ మన'ను భారతదేశ జాతీయగీతంగా ఆలాపించారు. 1948 ఆగస్టు 25న పార్లమెంటులో నెహ్రూ ఇలా అన్నారు: 'వందేమాతరం, జన గణ మన గీతాలలో దేనిని జాతీయగీతంగా స్వీకరించాలనే విషయమై అనవసర వాద ప్రతివాదాలు జరుగుతుండడం దురదృష్టకర విషయం. వందేమాతరం నిస్సందేహంగా భారతదేశ ఉత్కృష్ట చారిత్రక సంప్రదాయ గీతం. స్వాతంత్ర్యోద్యమచరిత్రలో వందేమాతర గీతానికి ఉన్న స్థానం దేనికీ లేదు. దాని చారిత్రక ప్రాధాన్యాన్ని ఎవరూ త్రోసిపుచ్చలేరు. వలసపాలనకు వ్యతిరేకంగా భారత ప్రజలను ఏకం చేయడంలో అది నిర్వర్తించిన పాత్ర అనుపమేయమైనది. అయితే స్వాతంత్ర్య పోరాట పరాకాష్ఠ అయిన స్వతంత్ర భారతదేశ ఆవిర్భావాన్ని, జాతి నిర్మాణంలో తదుపరి దశను ఆ గీతం సూచించదు'. రాజ్యాంగసభలో 'జన గణ మన'ను '%చీఫ్అశీఖుశ్రీ ాఅత్ష్ట్రవఎ%'గా నెహ్రూ ప్రకటించడాన్ని అందరూ హర్షామోదాలతో స్వాగతించారు. జన గణ మన గీత చరణాలలోని సమున్నత భావాలను, ఆ గీత స్వరరచనను ప్రశంసిస్తూ, దాన్ని నేషనల్ యాంథెమ్‌గా స్వీకరించినందుకు అభినందిస్తూ భారత ప్రభుత్వానికి సందేశాలు అందాయి. తాము విన్న చాలా జాతీయ గీతాల కంటే జన గణ మన సాహిత్యం, సంగీతం ఉత్కృష్టంగా ఉన్నాయని పలువురు పేర్కొన్నారు. రాజ్యాంగ సభ 1950 జనవరి 24న నేషనల్ ఏంథెమ్‌గా జన గణ మనను అధికారికంగా స్వీకరించింది. ఆ సందర్భంగా రాజ్యాంగసభ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఇలా వ్యాఖ్యానించారు: 'జన గణ మన'గా సుప్రసిద్ధమైన సాహిత్య చరణాలు, స్వరరచన భారతదేశ '%చీఫ్అశీఖుశ్రీ ాఅత్ష్ట్రవఎ%'. భవిష్యత్తులో సందర్భం వచ్చినప్పుడు దానిలో మార్పులు చేసే అధికారం భారతప్రభుత్వానికి ఉన్నది. భారత స్వాతంత్ర్య సమరంలో చరిత్రాత్మక పాత్ర వహించిన బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గీతానికి కూడా జన గణ మనతో సమానహోదా ఉంటుంది'. రాజేన్ బాబు ఇంకా ఇలా విశదీకరించారు: 'జన గణ మనకు %చీఫ్అశీఖుశ్రీ ాఅత్ష్ట్రవఎ%గా రాజ్యాంగ అనుమతి లేదు. ఆ గీతాన్ని అలా గౌరవించడం భారత ప్రజల సమ్మతి ఉన్న ఒక సంప్రదాయం'. ఆ పరిపాటిని భారతదేశం పరిపూర్ణంగా అనుసరిస్తోంది.

# అతిశయోక్తులు, అవాస్తవాలు

విశాఖపట్టణంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ నిర్మిస్తున్న ఒక గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ఏర్పాటు గురించి నవంబర్ 19న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన గుత్తా రోహిత్ వ్యాసంలో అనేక అతిశయోక్తులు, అవాస్తవాలు ఉన్నాయి. మొదటగా గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులో అదానీ, ఎయిర్‌టెల్ కేవలం సహాయకులే (వెన్డర్లు) కానీ భాగస్వాములు కాదు. డేటా సెంటర్ స్థాపనకు అవసరమైన నిర్మాణాలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతుల కల్పన అదానీ గ్రూప్ ఏర్పాటు చేస్తే, సముద్ర గర్భ కేబుల్స్, అంతర్జాతీయ డేటా ట్రాన్సిట్, అంతర్జాల సదుపాయాలను ఎయిర్‌టెల్ సమకూరుస్తుంది. నిజానికి యూఎస్ఏలోని 50 రాష్ట్రాలలో 5,426 డేటా సెంటర్లు, చైనా, యూరోప్, సింగపూర్ తదితర దేశాలలో వందలాది డేటా సెంటర్లు ఉన్నాయి. భారతదేశంలో ప్రభుత్వ డిజిటల్ ఇండియా కార్యక్రమం, డేటా లోకలైజేషన్ విధానాలు, ఇంటర్నెట్ విస్తరణ, స్మార్ట్‌ఫోన్లు, ఈ%-%కామర్స్, డిజిటల్ సేవల విస్తరణ వల్ల డేటా ఉత్పత్తి పరిమాణం విపరీతంగా పెరిగి డేటా సెంటర్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ డేటాలో భారత్ 20శాతం ఉత్పత్తి చేస్తున్నా, ప్రపంచ డేటా సెంటర్ సామర్థ్యంలో దాని వాటా కేవలం మూడు శాతం మాత్రమే. మన డేటా వేరే దేశాల్లో ఉండకూడదని ఇటీవల ప్రభుత్వం విధించిన నిబంధన వల్ల మన దేశంలో డేటా సెంటర్ల ఏర్పాటు అనివార్యం అయ్యింది. గూగుల్ అమెరికా వెలుపల ఇంత భారీ స్థాయి పెట్టుబడులతో భారతదేశంలో తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ విశాఖలో ఏర్పాటు చేయడం సామాన్య విషయం కాదు. కేవలం డేటా సెంటర్ ఏర్పాటే కాకుండా సబ్ సీ కేబుల్, కేబుల్ లాండింగ్ స్టేషన్ ఏర్పాట్లపై దృష్టి పెట్టిన గూగుల్, కొత్త గ్లోబల్ సబ్ సీ కేబుల్ వ్యవస్థను విశాఖ డేటా సెంటర్‌తో అనుసంధానించడం ద్వారా విశాఖను గ్లోబల్ కనెక్టివిటీకి గేట్‌వేగా మార్చబోతోంది. ఇందువల్ల ఈ డేటా సెంటర్‌లో ప్రాసెస్ అయిన డేటా మొత్తం సబ్ సీ కేబుల్ ద్వారా నేరుగా సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియాతో సహా మరో 12 దేశాలకు లింక్ అవుతుంది. డేటా సెంటర్లలో విద్యుత్, నీటి వినియోగం అధికంగా ఉంటుందనేది నిజం. అయితే గూగుల్ డేటా సెంటర్‌కు అవసరమయ్యే నీరు, విద్యుత్ సరఫరా చేయడం వల్ల విశాఖ నగరంపై ప్రభావం పడుతుందనేది పూర్తిగా అపోహ. డేటా సెంటర్ కోసం విశాఖపట్టణం మొత్తానికి రోజుకు అవసరమైన నీటిలో 11శాతం కావాలన్న వ్యాసకర్త అభిప్రాయం సత్యదూరం.

పోలవరం నుంచి ప్రధాన ఎడమ కాలువ ద్వారా 2027 డిసెంబర్ నాటికి 24 టీఎంసీల నీరు విశాఖకు ఇవ్వాలని ప్రభుత్వ సంకల్పం. ఈ దిశలో పోలవరం పనులు వేగంగా జరుగుతుంటే, ఎడమ ప్రధాన కాలువ పనులు రెండు నెలల్లో పూర్తవుతాయి. కాబట్టి డేటా సెంటర్ నిర్మాణం పూర్తయ్యేనాటికి (2028) పోలవరం నీళ్లు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం వినియోగిస్తున్న సంప్రదాయ విధానాల్లో గూగుల్ డేటా సెంటర్ కోసం అత్యధికంగా 0.5 టీఎంసీల నీరు అవసరం అవుతుందని అంచనా. కానీ గూగుల్ ప్రస్తుతం అనుసరిస్తున్న నీటి స్ప్రేయింగ్ విధానాలు కాకుండా అత్యంత సమర్థమైన, ఆధునిక లిక్విడ్ కూలింగ్ సిస్టమ్ వినియోగించడం వల్ల నీటి వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్ వినియోగం కూడా 20శాతం తగ్గుతుంది. పోలవరం నుంచి మనం ఇవ్వబోయేది, గూగుల్ వాడుకునేది అర టీఎంసీ కన్నా తక్కువ నీరు మాత్రమే. ఎక్కువ నీరు అవసరమైతే డీశాలినేషన్ విధానం ద్వారా సముద్రపు నీటిని శుద్ధి చేసి వాడుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. కాబట్టి ఏ విధంగా చూసినా నీటి లభ్యత పెద్ద సమస్య కానేకాదు. రాష్ట్రంలో 2025 ఏప్రిల్ నాటికి స్థాపిత విద్యుత్ సామర్థ్యం 18,552.9 మె.వా (పునరుత్పాదక విద్యుత్ 9,419 మె.వా, థర్మల్ విద్యుత్ 7,655.50 మె.వా, జల విద్యుత్ 1,672.60 మె.వా) కాగా 2030 నాటికి 31,000 మె.వాట్లకు చేరుతుం. కాబట్టి డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరా చేయడం సమస్య కాదు. అయితే గూగుల్ "మా డేటా సెంటర్ నిర్వహణకు కావలసిన విద్యుత్ అదానీ నిర్మించబోతున్న సొంత సౌరశక్తి ప్లాంట్ల ద్వారా తయారు చేసి గ్రిడ్‌కు అనుసంధానించుకుని వాడుకుంటాం, మీ విద్యుత్ అవసరం లేదు" అంటోంది. కాబట్టి రాష్ట్రానికి విద్యుత్ భారం దాదాపు ఉండదు. ఐటీ కంపెనీల కంటే తక్కువ మంది ఉద్యోగులను డేటా సెంటర్లు నియమించుకున్నప్పటికీ సాధారణంగా అధిక వేతనాలు ఇస్తాయి. వర్జీనియా రాష్ట్ర 'జాయింట్ లెజిస్లేటివ్ ఆడిట్, రివ్యూ కమిషన్ రిపోర్ట్' డేటా సెంటర్ పరిశ్రమ వర్జీనియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వార్షికంగా సుమారు 74,000 ఉద్యోగాలు, 5.5 బిలియన్ డాలర్ల శ్రామిక ఆదాయం, 9.1 బిలియన్ డాలర్ల స్థూల దేశీయ ఉత్పత్తి(జీడీపీ)ని అందిస్తున్నదని తెలియజేసింది. ఈ ఆర్థిక లాభాలలో చాలా భాగం డేటా సెంటర్ల నిరంతర కార్యకలాపాల కంటే ముందే నిర్మాణ దశ నుంచే వస్తాయి. కాబట్టి డేటా సెంటర్ వల్ల కేవలం వందల ఉద్యోగాలు వస్తాయనే వ్యాసకర్త భావన అసంబద్ధం. విశాఖ గూగుల్ హబ్ అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్ సామర్థ్యం, భారీ స్థాయి ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట సమన్వయపరచి విశాఖను కృత్రిమ మేధ పరివర్తన కేంద్రంగా నిలబెడుతుంది. డేటా సెంటర్లు సాధారణ కంప్యూటింగ్ నుంచి ఏఐ, మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) వైపు మారడం వల్ల ఏఐ పరిశోధనలు, నిర్వహణ, అనుభవం ఉన్న టెక్ నిపుణుల అవసరం చాలా ఎక్కువ. ఏఐ ఇంజినీరింగ్, సైబర్ భద్రత, క్లౌడ్ ఆర్కిటెక్చర్, డేటా మానిటరింగ్, జీపీయూ క్లస్టర్ నిర్వహణ, సబ్ సీ కేబుల్ లాండింగ్ స్టేషన్ కూడా ఉండటం వల్ల కేబుల్ నిర్వహణ కోసం కూడా ఉద్యోగుల అవసరం ఉంటుంది. అలాగే ఏఐ ఆధారిత స్టార్టప్స్, పరిశ్రమలకు విశాఖ కేంద్రంగా మారుతుంది. పీఐబీ నివేదిక ప్రకారం గూగుల్ డేటా సెంటర్ వల్ల రాష్ట్రానికి అన్ని పన్నులు, ఇతరత్రా కలుపుకుని ఏటా రూ.10,588 కోట్ల ఆదాయం వస్తుంది. అంటే రాష్ట్ర ప్రస్తుత ఆదాయాన్ని అనుసరించి రాష్ట్రానికి గూగుల్ 'ఒక నెల' ఆదాయాన్ని ఇవ్వబోతోంది. గూగుల్ రాకతో కృత్రిమ మేధ కేంద్రంగా, ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ పెట్టుబడులకు ముఖద్వారంగా విశాఖ నిస్సందేహంగా అభివృద్ధి చెందుతుంది.

## చాలా ప్రాంతాల్లోని ప్రజలకు వ్యాప్తి చెందుతున్న

# స్క్రబ్ టైఫస్ పురుగు వ్యాధి..

### ఎలా గుర్తించాలి, చికిత్స ఏమిటి, ఏం జాగ్రత్తలు పాటించాలి..?



కరోనా సమయంలో ప్రజలు ఎంత విలవిలలాడిపోయారో అందరికీ తెలిసిందే. చాలా మంది ప్రాణాలను కోల్పోయారు. ఈ క్రమంలో అప్పటి నుంచి కొత్తగా ఏదైనా వ్యాధి వ్యాప్తి చెందుతుందంటే ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురై బెంబేలెత్తిపోతున్నారు. కొత్త వ్యాధులపై చాలా మందిలోనూ తీవ్రమైన భయాందోళనలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రస్తుతం %వాఎతీబఎ ు ఎజూష్ట్రబం% (స్క్రబ్ టైఫస్) అనే మరో వ్యాధి వ్యాప్తి చెందుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యాధి గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, సరైన సమయంలో అప్రమత్తంగా ఉండి చికిత్స తీసుకుంటే సరిపోతుందని, దీని వల్ల భయభ్రాంతులకు గురి కావల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే అసలు ఈ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది, దీని లక్షణాలు ఎలా ఉంటాయి, ఎలాంటి చికిత్స అందిస్తారు, ఏమేం జాగ్రత్తలను పాటించాలి.. అన్న సమస్త విషయాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.

**బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వచ్చే వ్యాధి..**

స్క్రబ్ టైఫస్ అనేది ఓ తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ వ్యాధి. పలు రకాలు పురుగులు కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. **Orientia tsutsugamushi** అనే బ్యాక్టీరియా ఈ వ్యాధిని కలగజేస్తుంది. ఆసియా, ఆస్ట్రేలియా, పసిఫిక్ దీవులు తదితర ప్రాంతాల్లో నివసించే వారికి ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అయితే ఈ వ్యాధి కొత్తగా వచ్చిందేమీ కాదు, ఎప్పటి నుంచో ఉన్నదే. కానీ ప్రస్తుతం పలు చోట్ల ప్రజలకు ఇది వ్యాప్తి చెందుతోంది. కొన్ని చోట్ల కొందరు బాధితులు మరణించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కనుకనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యాధి కరోనాలాగా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందదు. కేవలం పురుగులు కుట్టడం వల్లనే వస్తుంది. ఇక ఈ వ్యాధి వచ్చిన వారిలో పలు లక్షణాలు కనిపిస్తాయి.

**లక్షణాలు..**

స్క్రబ్ టైఫస్ వచ్చిన వారికి మొదటి వారం రోజుల వరకు దాదాపుగా ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ వారం రోజుల తరువాత నుంచి శరీరంలో పలు లక్షణాలను గమనించవచ్చు. ముఖ్యంగా తీవ్రమైన జ్వరం వస్తుంది. వణుకు కూడా ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు ఉంటాయి. పురుగులు కుట్టిన చోట చర్మంపై పెద్ద ఎత్తున దద్దుర్లు వస్తాయి. ఆ ప్రాంతం అంతా నలుపు లేదా ఎరుపు రంగులోకి మారి దురద పెడుతుంది. చర్మంపై ఇతర భాగాల్లోనూ కొందరికి దద్దుర్లు వచ్చి దురద పెడుతుంటాయి. తీవ్రమైన దగ్గు ఉంటుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. సాధారణంగా యాంటీ బయోటిక్స్, జ్వరం, ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలకు చెందిన మందులను డాక్టర్లు ఇస్తారు. అందువల్ల ఈ వ్యాధి వచ్చిన వారు దాదాపుగా హాస్పిటల్‌లో చేరకుండానే చికిత్స తీసుకోవచ్చు. కానీ కొందరికి హాస్పిటల్‌లో చికిత్స ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతుంది.

**పాటించాల్సిన జాగ్రత్తలు..**

స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదు అని, సాధారణ యాంటీ బయోటిక్స్, జ్వరం మందులను ఇస్తే తగ్గిపోతుందని, అందువల్ల దీని గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. అయితే లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇక ఈ వ్యాధి సోకిన వారు ద్రవాహారం అధికంగా తీసుకోవాలి. కొబ్బరినీళ్లు, వెజిటబుల్ సూప్, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలను తీసుకోవాలి. అలాగే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. తెల్ల అన్నం, మజ్జిగ అన్నం, కిచిడీ, ఓట్ మీల్, ఉడకబెట్టిన ఆలుగడ్డలు, పెరుగు, పెసలు, అరటి పండ్లు, బొప్పాయి, క్యారెట్లు, గుమ్మడికాయలు వంటి ఆహారాలను తీసుకుంటే శరీరానికి పోషకాలు లభించి వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఇక ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే మీ ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మురుగు నీరు లేకుండా, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఇళ్లలో పురుగులు లేకుండా చూసుకోవాలి. ఇంట్లో ఫ్లోర్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. ఈ విధమైన జాగ్రత్తలను పాటిస్తే ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటారు.

# పగుళ్లతో పరేషాన్!



శీతాకాలంలో వీచే చలిగాలులకు దగ్గు, జలుబు, జ్వరంతోపాటు పిల్లల్లో పెదాలు పొడిబారడం, పెద్దల్లో పాదాలకు పగుళ్లు రావడం లాంటి సమస్యలు తరచుగా కనిపిస్తాయి. కాలి మడమల్లో పగుళ్లు సాధారణమే అయినా నివారణ చర్యలు తీసుకోకపోతే సమస్య తీవ్రమవుతుంది. సహజంగానే పాదాల చర్మంలో నూనె గ్రంథులు తకువగా ఉంటాయి. శీతాకాలంలో ఈ నూనెలు మరింత తగ్గడంతో మడమల దగ్గర పగుళ్లు ఏర్పడతాయి. వయసు పెరిగే కొద్దీ చర్మం దాని స్థితిస్థాపకతను కోల్పోతుంది. సహజ నూనెల ఉత్పత్తి సైతం తగ్గుతుంది. దీనివల్ల పెద్దవాళ్లలో ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది. మరోవైపు వాతావరణం చల్లగా ఉండటం, తగినంత నీరు తాగకపోవడం మూలంగా శరీరంలో తేమ లోపించి మడమల పగుళ్లకు దారి తీస్తుంది. మడమలు పగిలిన భాగంలో చర్మం పొకులు పొకులుగా లేచి రాత్రి పూట పడుకున్నప్పుడు బెడ్ షీట్ తగిలినా నొప్పిలేస్తుంది. మట్టిలో తిరిగే వారికి బాధ మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ పగుళ్ల సమస్యతో మహిళలే ఎకువగా ఇబ్బంది పడుతుంటారు. వీటి నుంచి మీ పాదాలు రక్షించుకోవడానికి రోజూ పాదాలను గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి. వాతావరణంతో సంబంధం లేకుండా సరిపడా నీళ్లు తాగాలి. దీనివల్ల చర్మం పొడిబారకుండా ఉంటుంది. రోజుకు రెండుసార్లు పాదాలకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. వృద్ధులు, మధుమేహ బాధితులు రాత్రిపూట సాక్స్‌లు ధరించడం వల్ల చలిగాలి నుంచి తప్పించుకోవచ్చు. వేడి నీటితో కాకుండా గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం ఉత్తమం. ఆహారంలో ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు ఉండే విత్తనాలు, గింజలు, విటమిన్ సి కలిగిన పండ్లు తీసుకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉంటే పగుళ్లు మాయం అవుతాయి.


# క్యాల్షియంతో పాటు..

ఎముక నిర్మాణంలో క్యాల్షియం ఎంత ముఖ్యమో విటమిన్ డి అంతే అవసరం. ఇవి రెండు సరిపోయేంత ఉంటేనే ఎముకలు పటిష్టంగా ఉంటాయి. ఆహారం ద్వారా శరీరంలోకి చేరిన క్యాల్షియం ఎముకకు చేరాలంటే విటమిన్ డి కీలక పాత్ర పోషిస్తుంది. క్యాల్షియాన్ని ఎముకకు చేర్చే క్రమంలో విటమిన్ డి ఒక వాహకంలా పనిచేస్తుంది. విటమిన్ డి తగినంత లేకుంటే ఆహారం, సప్లిమెంట్స్ ద్వారా ఎంత క్యాల్షియం తీసుకున్నా వృథమవుతుంది. అందుకే క్యాల్షియంతో పాటు విటమిన్ డి కూడా శరీరానికి అందించాలి.

నిజానికి మన చర్మంలో విటమిన్ డి క్రియారహిత రూపంలో ఉంటుంది. ఎప్పుడైతే సూర్యరశ్మి తగులుతుందో అప్పుడు డి విటమిన్ యాక్టివ్ అవుతుంది. అందుకే ప్రతి రోజు ఉదయం పూట కనీసం గంట సేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. మారిన జీవనశైలి కారణంగా విటమిన్ డి లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారు సప్లిమెంట్స్ రూపంలో తీసుకోవచ్చు. వైద్యుల సూచన మేరకు క్యాల్షియం, విటమిన్ డి మందులు వాడొచ్చు.







# 'బిగ్‌బాస్‌కు నేను సెట్ కాను'..


ఫోక్ సాంగ్స్, డ్యాన్స్ ప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగదుర్గ ఇప్పుడు హీరోయిన్‌గా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. ఇడుపు కాయితం చిత్రంతో వెండితెరకు పరిచయం అవుతున్న ఆమె పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాసు వర్క్స్ బ్యానర్లపై నిర్మిస్తుండగా, ప్రియదర్శి హీరోగా నటిస్తున్నారు. ఇందులో నాగదుర్గ 'శ్రీలత' అనే తెలంగాణ యువతి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచగా, 'ఇడుపు కాయితం' టైటిల్ కూడా సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో నాగదుర్గ వరుస ఇంటర్వ్యూలతో ప్రేక్షకులకు మరింత చేరువవుతోంది. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన నాగదుర్గ, తనకు బిగ్ బాస్ తెలుగు నుంచి ఆఫర్ వచ్చిన మాట నిజమేనని వెల్లడించింది. అయితే తాను ఆ షోకు సరిపోనని భావించి ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పింది.నాకు భయం అనేది లేదు. కానీ బిగ్‌బాస్ షోకు నేను సెట్ కాను అనిపించింది. నేను చాలా సైలెంట్‌గా ఉంటాను. మొహమాటం ఎక్కువ. ఎవరికైనా 'నో' చెప్పాలన్నా చాలా ఇబ్బంది పడతాను. నా భావాల కంటే ఎదుటివారి భావాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాను. అదే కొన్ని సందర్భాల్లో నాకు సమస్యగా మారుతుంది. కొన్నిసార్లు ఎదుటివారిని బాధ పెట్టకూడదనే ఆలోచనతో నేనే బాధపడుతూ ఏడ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి" అని నాగదుర్గ చెప్పింది. బిగ్‌బాస్ ఆఫర్ వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన సలహాల గురించి కూడా నాగదుర్గ ఆసక్తికర విషయాలు పంచుకుంది.

# నా అలవాటు మార్చుకోను

ఎన్‌ఐఏ ఏజెంట్ వైష్ణవిగా 'స్పై' సినిమాతో తెలుగు చిత్రసీమకు పరిచయమైన నటి ఐశ్వర్య మేనన్. ఆ తరువాత 'భజే వాయు వేగమ్'తో మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ రెండు చిత్రాలూ ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా.. తనకంటూ ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకున్నది ఈ భామ. ఒకవైపు కన్నడ, తమిళ్, మలయాళ సినిమాల్లో నటిస్తూనే మరోవైపు టాలీవుడ్ లోనూ పాగావేసిన ఈ ముద్దుగుమ్మ ఈసారి 'నాగబంధం'తో రంగంలోకి దిగింది. ఈ సందర్భంగా ఆమె పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి. మాది వాస్తవానికి కేరళం రాష్ట్రం. కొన్ని కారణాల వల్ల తమిళనాడులోని ఈరోడ్‌కు వలసొచ్చి అక్కడే స్థిరపడ్డాం. దీంతో నా బాల్యమంతా తమిళనాడులోనే గడిచింది. బీటెక్ వరకు చదువుకున్న నాకు సినిమాల్లో నటించాలనే బలమైన కోరిక ఉండేది. ఆ ఆసక్తితోనే అవకాశాల కోసం ప్రయత్నించి కోలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాను. నాకు సంతోషం వచ్చినా, బాధ కలిగినా సోషల్‌మీడియాలో వ్యక్తం చేయడం అలవాటు. బాధకంటే ఆనందాన్నే ఎక్కువగా పంచుకుంటాను. ఓ సందర్భంలో నా ఫొటోల ను పోస్ట్ చేయగా.. సినిమా ఆఫర్ల కోసం ఇలాంటి ఫొటోలు పోస్ట్ చేస్తుందని చాలామంది బ్యాడ్ కామెంట్లతో విమర్శించారు. నన్ను ద్వేషించేవారికి నేను చెప్పేది ఒక్కటే. మీరు ఎగతాళి చేసినా, విమర్శించినా ఒకరికోసం నా అలవాటును మార్చుకోను. ఇతర భాషల్లో చేస్తున్న సినిమాలు మంచి ఆదరణకు నోచుకుంటున్నాయి. అందుకే తెలుగులోనూ నా టాలెంట్‌ను నిరూపించు కునేందుకు వచ్చాను. గతంలో నేను నటించిన రెండు టాలీవుడ్ సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపో యాయి. అయినా కూడా ఇక్కడ నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తునే ఉన్నాను. విజయానికి ముందు ఓటమి ఎదురవుతుందంటారు కదా. ఆ పాలసీనే నేను ఫాలో అవుతున్నా. కచ్చితంగా సక్సెస్ అవుతా. 'నాగబం ధం' ప్రేక్షకులను సరికొత్త ఆధ్యాత్మిక, అడ్వెంచర్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందిన సినిమా. అనంత పద్మనాభస్వామి ఆలయం, అక్కడి నాగబంధం రహస్యాల కాన్సెప్ట్ ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. విరాట్ కర్ణ, నభా నటేశ్‌లతో కలిసి సినిమాలో నటించడం కొత్త అనుభూతినిచ్చింది. నా అభిమాన నటుడు మలయాళం మెగాస్టార్ మమ్ముట్టి గారే. ఆయనతో ఒక్కసారైనా నటించాలనే కోరిక ఉండేది. ఆ అవకాశం అంత త్వరగా వస్తుందని అస్సలు ఊహించలేదు. ఆయనతో కలిసి నటించడాన్ని నేను ఎన్నటికీ మరిచిపోలేను. మమ్ముట్టి నటించిన బజూకా సినిమాలో నేను కీలకపాత్ర పోషిం చాను. ఈ చిత్రంలో నా నటనకు మంచి మార్కులే పడ్డాయి.

# రోజూ వేధించేవారు..

## చివరకు రాయి విసిరా .. స్కూల్ రోజుల్లో ఎదురైన చేదు అనుభవం



యువ నటి కయాదు లోహర్ తన స్కూల్ రోజుల్లో ఎదుర్కొన్న వేధింపుల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. పదో తరగతి చదువుతున్న సమయంలో కొందరు యువకుల వేధింపులను ఎదుర్కొన్నానని, ఒక దశలో సహనం కోల్పోయి ఆవేశంతో రాయి విసిరిన సంఘటన ఇప్పటికీ గుర్తుందని ఆమె చెప్పుకొచ్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కయాదు లోహర్, తాను పదో తరగతి చదువుతున్న రోజుల్లో ఇంటికి సమీపంలో ఉన్న ట్యూషన్‌కు వెళ్లేదాన్నని తెలిపారు. ఆ మార్గంలో ప్రతిరోజూ కొందరు అబ్బాయిలు తనను వేధించేవారని చెప్పారు. మొదటి రోజు వాటిని పట్టించుకోలేదని, రెండో రోజు కూడా మౌనంగానే వెళ్లిపోయానని, కానీ మూడో రోజు మాత్రం పరిస్థితి భరించలేకపోయానని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ రోజు తీవ్ర కోపంతో రోడ్డుపై ఉన్న రాయిని తీసుకుని వారివైపు విసిరినట్లు కయాదు తెలిపారు. ఆ రాయి ఒక యువకుడి తలకు తగలడంతో అతడికి గాయమై రక్తస్రావం జరిగిందని చెప్పారు. ఆ ఘటన తర్వాత తాను అక్కడి నుంచి వెళ్లిపోయానని, తర్వాత ఏమైందో తనకు తెలియదని పేర్కొన్నారు. ఆ సమయంలో కోపం, భయం, నిస్సహాయత కలిసి తనను అలా స్పందించేలా చేశాయని వివరించారు. ఆ సంఘటనను ఇప్పుడు తిరిగి గుర్తు చేసుకుంటే, ఎవరినైనా గాయపరచడం సరైన పద్ధతి కాదని కయాదు అంగీకరించారు. హింస ఎప్పుడూ పరిష్కారం కాదని చెప్పిన ఆమె, అయితే అప్పటి పరిస్థితుల్లో తనకు ఎదురైన వేధింపులు, మానసిక ఒత్తిడి కారణంగానే అలా ప్రవర్తించాల్సి వచ్చిందని తెలిపారు. సాధారణంగా తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తినని, కానీ ఎవరైనా తప్పు చేస్తే దానిని మౌనంగా భరించడం కూడా సరికాదని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కయాదు లోహర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహిళలు, విద్యార్థినులు విద్యాసంస్థలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఎదుర్కొనే వేధింపుల సమస్యపై మరోసారి చర్చ మొదలైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు మరింత బలోపేతం కావాలని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు

ప్రస్తుతం కయాదు లోహర్ పలు భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆమె నటించిన 'ఇధయమ్ మురళి' జూలై 10న విడుదల కానుండగా, 'ఇమ్మోర్టల్' జూలై 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే 'ఐ యామ్ గేమ్', 'ఖలీఫా', 'ది ప్యారడైజ్' వంటి చిత్రాలతో పాటు హీరో సూర్య నటిస్తున్న మరో చిత్రంలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. న్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103